SIMULTANIOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్ర సచిత వారపత్రిక
ప్రతి శుక్రవారం
క్రొత్త రీతి కథలతో, వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీవార్తలతో వెలువడుచున్నది.
ప్రతివారం తప్పక చదువుచున్నారా

ఆంధ్రపత్రిక

Regd. H. No, 506 FOUNDER DESODHARAKA K, NAGESWARA RAO సంపుటం 54, సంచిక 157

విజయవాడ, గురువారం 7.9 1967 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు: 12 పైసలు



చాగ్లా రాజీనామాకు భాషాసమస్య కాక, రాజకీయాలు కారణం కావచ్చు

విద్యామంత్రి సేన్ అభిప్రాయం

సంగతి సందర్భాలు తెలుసుకునేందుకు ఢిల్లీ ప్రయాణం: హైద్రాబాదులో కార్యక్రమాలు రద్దు

హైదరాబాదు, సెప్టెంబర్ 6:

విద్యా విధానం పైనగాని, భాషా విధానంపైగాని వచ్చిన విభేదాల వలనగాక బహుశా రాజకీయాల కారణంగానే కేంద్రమంత్రివర్గం నుంచి శ్రీ చాగ్లా రాజీనామా చేసినట్లు తాము అనుకొంటున్నామని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ త్రిగుణసేన్ నేడిచ్చట పేర్కొన్నారు.

హైదరాబాదులో తమ కార్యక్రమాలన్నింటిని రద్దుచేసుకుని శ్రీ త్రిగుణసేన్ నేటి మధ్యాహ్నం విమానంలో ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.

అనుకున్నదానికంటే ముందుగా ఢిల్లీకి ఎందుకు వెడుతున్నారని విమానాశ్రయంలో ఆయనను విలేకరులు ప్రశ్నించగా "శ్రీ చాగ్లా రాజీనామా వార్త విని నేను ఆశ్చర్యపోయాను. ఆ విషయం . . . నేనంటే నేను వెళ్లి పరిశీలించాలి" అని కేంద్ర విద్యామంత్రి పేర్కొన్నారు.

"భాషా వివాదంపై నే రాజీనామా చేసినట్లయితే ఆ విషయం డిసెంబరు నెలలో చేసి ఉండవలసింది. నేను రాజకీయ వాదినికాను. అందుచేతనే నాకు బహుశా ఈ విషయాలు అర్థంకావు" అనికూడా శ్రీ సేన్ అన్నారు.

శ్రీ చాగ్లా రాజీనామా వ్యవహారమంతా తమకు ఆశ్చర్యం కలిగిస్తున్నదనికూడా కేంద్ర విద్యామంత్రి అన్నారు.

భాషా సమస్యపై ప్రభుత్వానికి శ్రీ చాగ్లాకు ఆరోపణ అభిప్రాయభేదంలేదు. శ్రీ చాగ్లాకూడా కేంద్రమంత్రి మండలి సభ్యుడే. భాషా సమస్య విషయంపై ఎవరూ కాలపరిమితిని నిర్ణయించలేదు. కొఠారి సంఘంకూడా కాలపరిమితిని నిర్ణయించలేదు. అన్ని ప్రాంతీయ భాషలను అభివృద్ధి చేయాలని మాత్రమే మంత్రివర్గం నిర్ణయించింది. నిజానికి స్థాయి పెంచి ఇంగ్లీషును కొనసాగించాలనే మేము తాత్రయపడుతున్నాము' అని శ్రీ సేన్ చెప్పారు.

వచ్చే డిసెంబర్‌లోనే తుది నిర్ణయం

పార్లమెంటును, విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులను సంప్రదించినతరువాతనే వచ్చే డిసెంబరులో ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకొంటుందని నేను పునరుక్తి చెబుతున్నాను. శ్రీ చాగ్లా రాజీనామా చేయబట్టుకొంటే డిసెంబరు నెలలోచేసి ఉండవలసింది" అని శ్రీ సేన్ అన్నారు.

విద్యావిధానంపై భాషా సమస్యపై ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం తమ విధానం కాదని డాక్టర్ సేన్ స్పష్టంచేశారు. "నేను కొత్త విధానాన్ని దేనిని అనుసరించకేదు. చర్చలు, ప్రజల అభిప్రాయాలను పరిశీలించుకున్నాను" అని చెప్పారు.

రాధాకృష్ణన్ సంఘం సిఫార్సులు, మొదలియార్ సంఘం సిఫార్సులు కాని ఎప్పుడు చర్చించబడలేదని శ్రీ సేన్ అన్నారు. తాము మంత్రి పదవిని స్వీకరించిన అనంతరమే కొఠారి సంఘం నివేదికపై చర్చ జరిపి నిర్ణయం గైకొనాలని కోరినట్లు శ్రీ సేన్ అన్నారు. కేంద్రమంత్రి మండలి సభ్యుడుగా శ్రీ చాగ్లాకు ఈ అంశాలు అన్నీ తెలుసునని కూడా డా. సేన్ అన్నారు.

పాకిస్తాన్ సర్వసన్నద్ధం

భారత్ పాక్ సంఘర్షణల రెండవ వార్షికోత్సవంలో అయూబ్‌ఖాన్ ప్రకటన

రావల్పిండి, సెప్టెంబరు 6: ఎటువంటి దురాక్రమణనైనా ఎదుర్కొనటానికి పాకిస్తాన్ సన్నద్ధమై ఉన్నదనీ, ఎవరు దురాక్రమణ తప్పిదానికి పాల్పడినా తిప్పికొట్టగలదనీ పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ నేడు ప్రకటించారు.

భారత్—పాక్ సంఘర్షణల రెండవ వార్షిక దినం సందర్భంగా జరిగిన 'పాకిస్తాన్ రక్షణ దినం సందర్భంగా రేడియోలో ప్రసంగిస్తూ అత్యంత క్లిష్ట సమయంలో పాకిస్తాన్ పై దాడికులు ప్రదర్శించిన సాహసానికి తోడ్పడ్డారు. ప్రపంచం తంగా ఉండాలంటే పర్యవసానాలు సమర్థంగా ఉండటం ముఖ్యం. పాకిస్తాన్ కు గల భౌగోళిక పరిస్థితి దృష్ట్యా యీ సన్నద్ధత మరింత ఆవశ్యకం అని తమ సందేశంలో పాకిస్తాన్ అధ్యక్షుడు పేర్కొన్నారు.

ఇటువంటి దినోత్సవం జరుపుకొనటం రెండు దేశాల ప్రజల మధ్య ఉద్రిక్తతను మరికొంత రెచ్చగొడుతుందని, యిది తాష్కెంట్ సమ్మోదాన్నతకు విరుద్ధమనీ భారతదేశం చెప్పిన అభ్యంతరాన్ని లెక్కచేయకుండా పాకిస్తాన్ యీ దినోత్సవం జరుపుకొంటున్నది.

పాకిస్తాన్ రక్షణదినం సందర్భంగా రక్షణ మంత్రి శ్రీ ఎ. ఆర్. ఖాన్ ప్రసంగిస్తూ భారతదేశం సైనిక పాటవం పెంచుకొంటున్నదని విమర్శించారు.

జమ్మూ, సెప్టెంబర్ 5: అల్పసంఖ్యాక వర్గాలవారికి విశ్వాసం కలుగచేయటానికై జమ్మూ ప్రజలలో శాంతియా! తమ విశ్వాసం కలిగించడానికి ఇటీవల ఏర్పాటుచేయబడిన శాంతిసంఘం నిర్ణయించింది.



వినాయక చవితి పండుగ సందర్భంగా విజయవాడ పౌరులు ప్రత్యేక కోటా క్రింద 2 కిలోల పంచదార, 10 కిలోల బియ్యం మొదలైనవి యివ్వడానికి నిర్ణయించినందున పబ్లిక్ సప్లయ్ డిస్ట్రిబ్యూటింగ్ కలెక్టర్ కార్యాలయంవద్ద 6వ తేదీన సమీకరించిన జేలు జనం.

యాన్యుటీ డిపాజిట్ లమినహాయింపు పరిమితి తగ్గింపు

15 వేల రూపాయల ఆదాయంనుంచీ విధింపు: 25 వేల పైబడి కొత్తరేట్లు ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6:

"యాన్యుటీ డిపాజిట్‌ల" నేపథ్యంలో సెలవుకై లోగడగల 25 వేల రూపాయల మినహాయింపు ఆదాయ పరిమితిని ప్రభుత్వం యివ్వడం 15 వేల రూపాయల నాలు ఆదాయానికి తగ్గించింది.

అంతేగాక సాలుకు ఆదాయం 25 వేల రూపాయలైనప్పుడు డిపాజిట్ శాతాన్నికూడా పెంచేటందుకు ప్రభుత్వం నిర్ణయించింది.

ఆదాయం 25001 రూ. నుంచి 40 వేలదాకా వున్నప్పుడు కొత్త రేటు ప్రకారం యాన్యుటీ డిపాజిట్ రేటు 7½వ శాతం గాక కొత్త రేటు ప్రకారం 9 శాతం వుంటుంది. అటు తర్వాత 70 వేలదాకా 10 శాతం గాక 12 శాతం చొప్పున, అంతకు మించిన ఆదాయంపై 15 శాతం రేటుపంతున వుంటుంది.

కొత్త రేట్లు లోగడ వుండే 7½వ శాతం

(మిగతా 4వ పేజీలో)

శ్రీ మొరార్జీ లండన్ యాత్ర

యూరప్, అమెరికాలలో నెలరోజుల పర్యటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6: ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ నెలరోజులపాటు విదేశాలలో పర్యటించే నిమిత్తం నేడిక్కడనుంచి లండన్ బయలుదేరి వెళ్లారు. ఆయన గ్రీస్, అమెరికా, కెనడాలలో పర్యటించి జెనీవాలో జరిగే ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థల వార్షిక సమావేశాలకు హాజరవుతారు.

శ్రీ మొరార్జీకి వీడ్కోలు చెప్పడానికి పాలం విమానాశ్రయానికి వచ్చిన వారిలో పలువురు కేంద్ర మంత్రులు పార్లమెంటు సభ్యులు, అధికారులు, పురప్రముఖులు,

(మిగతా 4 వ పేజీలో)

నేను రూపొందించిన విధానాలు తారుమారైనందుకే రాజీనామా

భాషా సమస్యపై తుది నిర్ణయం జరగలేదని చెప్పడం నిజంకాదని చాగ్లా ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6:

"కేంద్ర విద్యామంత్రిగా తాను లోగడ అనుసరించిన విధానాలు ఇప్పుడు పూర్తిగా తారుమారు చేయబడినవి" అని భాషా సమస్యపై నిన్న విదేశాంగమంత్రి పదవికి రాజీనామా చేసిన శ్రీ ఎమ్. సి. చాగ్లా నేడిక్కడ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

యు. ఎస్. ఐ. విలేకరికి ప్రత్యేకంగా యిచ్చిన ఇంటర్వ్యూలో శ్రీ చాగ్లా పై విధంగా చెప్పారు.

విశ్వవిద్యాలయాలలో బోధనా భాష సమస్యపై కేంద్ర విద్య పరిశీలక సంఘం చేసిన సిఫారసులకు ప్రస్తుత విధానం పూర్తి విరుద్ధంగా ఉన్నదని ప్రస్తుతం విద్యా మంత్రిగా ఉన్న డాక్టర్ త్రిగుణసేన్ విద్యా సంఘంలో సభ్యులని, ఆయనకు అన్ని విషయాల తప్పకతెలుసునని చాగ్లా అన్నారు.

భాషా సమస్యపై ప్రభుత్వం ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని, ఈ సమస్యపై చాగ్లాకు గలతీవ్రభావాలు అందరికీ తెలియునవి విద్యా మంత్రి డాక్టర్ త్రిగుణసేన్ మిస్సు హైదరాబాద్‌లో చేసిన ప్రకటనను శ్రీచాగ్లా దృష్టికి తీసుకువెళ్లగా, పై రెండు విషయాలలోను డాక్టర్ సేన్ 'పొరపాటు చెప్పారని ఆయన అన్నారు.

మంత్రి వర్గంలో జరుగుతున్న విషయాలను విద్యామంత్రి తెలుసుకోకుండా ఉండజాలరని శ్రీ చాగ్లా చెబుతూ తన రాజీనామా లేఖను ప్రధాన మంత్రి పంపిన సమాధానంలో మంత్రివర్గ నిర్ణయాన్ని ఆమె సమర్థించారని ఉదాహరణగా తెలిపారు.

డాక్టర్ సేన్ ప్రకటన, శ్రీమతి ఇందిరా గాంధి తన రాజీనామాకు పంపిన సమాధానం పరస్పర విరుద్ధంగా ఉన్నట్లు తనకు కనబడుతున్నదన్నారు.

భాషా సమస్యపై మంత్రి వర్గం నిర్ణయం తీసుకున్నదా అన్న ప్రశ్నపై వ్యాఖ్యా

(మిగతా 2 వ పేజీలో)

చాగ్లా చర్య

తాను కారణంకాదని మొరార్జీ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6: న్యాయస్థానాలనుపో అన్నిరంగాలలోనూ ఇంగ్లీషుస్థానే ప్రాంతీయభాషలు ప్రవేశగెల్చాలని తాము వాంఛిస్తున్నా, ఇందుకు కాలపరిమితిని నిర్ణయించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని ఉప ప్రధానమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు ఇక్కడ స్పష్టంచేశారు.

న్యాయశాఖా మంత్రుల సమావేశంలో తాము చేసిన ప్రసంగమే, కేంద్ర మంత్రివర్గ నిష్క్రమణానికి శ్రీ ఎం. సి. చాగ్లా రాజీనామాకు కారణమైందన్న సూచనను ఉపప్రధాన మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడు ఖండించారు.

న్యాయస్థానాలలో హిందీని, ప్రాంతీయ భాషలను ప్రవేశపెట్టడానికి పదుపుపెట్టవలసిన కాల పరిమితిని తామా సమావేశంలో సూచించలేదని కూడా శ్రీ దేశాయ్ చెప్పారు.

శ్రీ దేశాయ్ ఈ వేళ లండన్‌కు బయలుదేరి వెళ్లేముందు, పాలం విమానాశ్రయంలో పత్రికా విలేకరులు ఆయనను శ్రీ చాగ్లా రాజీనామా గూర్చి ప్రశ్నించారు. భాషా సమస్యపై తమ వైఖరిని తెల్పవలసిందని కూడా వారు శ్రీ దేశాయ్‌ని కోరారు.

(శ్రీ మొరార్జీదేశాయ్ ఆగస్టు 31వ తేదీన

(మిగతా 2 వ పేజీలో)

బొగ్గు కొరతవల్ల 35 ప్యాసింజర్లు రద్దు

దక్షిణ రైల్వే చర్య

మద్రాసు, సెప్టెంబర్ 6 బొగ్గు సరఫరా పరిస్థితి క్లిష్టంగా వున్నందున సెప్టెంబర్ 8వ తేదీనుండి మీటర్‌గేజిలో 28 ప్యాసింజరు రైళ్ళను, బ్రాడ్‌గేజిలో 7 ప్యాసింజరు రైళ్ళను రద్దు చేయాలని దక్షిణ రైల్వే నిర్ణయించింది.

రాష్ట్రంలో ఎగుమతుల అభివృద్ధి సంస్థ

త్వరలో ఏర్పాటు: పణాళికా మంత్రి వెలడి: పొగాకుబోర్డును కేంద్రం నెలకొల్పే సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 6:

ఎగుమతుల అభివృద్ధి సంస్థను త్వరలో ఏర్పాటు చేయాలని రాష్ట్రప్రభుత్వం భావిస్తోందని రాష్ట్రప్రణాళిక, న్యాయ శాఖలమంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

పొగాకుకు కూడా ఒక బోర్డును కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయవచ్చునని ఆయన చెప్పడంలేదు.

పశ్చిమ తీరంలో మాదిరిగా తూర్పు తీరంలో కూడా ఒక స్వేచ్ఛా రేవును కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు.

శ్రీ నారాయణరెడ్డి ఆంధ్రలో ఉత్పత్తి అయ్యే వస్తువుల ఎగుమతులకు గల అవకాశాలను పరిశీలించేందుకు పది దేశాలలో పర్యటించడానికి రేపు ఇక్కడినుంచి బయలుదేరి వెడుతున్నారు. ఆయన నెల రోజులపాటు విదేశాలలో పర్యటిస్తారు. ఆయన నలుగురు కొత్త సభ్యులతో, పారిశ్రామిక ప్రముఖులతో అధ్యయనాలు. ఈ అధ్యయనాన్ని పరిశీలించి సంస్థ, చేపల పరిశ్రమలను, చేనాడి పరిశ్రమ ఇతరవ్యవసాయ ప్రాతిపదిక పరిశ్రమలను గురించి పరిశీలించేందుకు బ్రిటన్, ఫ్రాన్సు, నార్వే స్వీడన్, డెన్మార్క్, స్విట్జర్

(మిగతా 2 వ పేజీలో

ఒరిస్సా మంత్రివర్గ విస్తరణ

తగ్గా నల్లురి నియామకం

భువనేశ్వర్, సెప్టెంబరు 6: ఒరిస్సా మిశ్రమ మంత్రివర్గం సభ్యుల సంఖ్యను 16 నుండి 19కి పెంచుటకుగాను రాజభవన్ జారీ చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

జన కాంగ్రెసు సభ్యుడు శ్రీ బసంతరాయ్ పట్నాయకు, స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ మురారీ ప్రసాద్ మిశ్రాను కాబినెట్ మంత్రులుగా నియమించినట్లు దేశ జారీ చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీ మిశ్రాభువనేశ్వర్ ఉపమంత్రిగా ఉన్నారు.

శ్రీయుతులు బృందావన్ త్రిపాఠి, గోపీనందసుందా, శ్రీ గంగాధర ప్రధాన్ ఉపమంత్రులుగా నియమించబడినారు. వీరు ఇరువురూ స్వతంత్ర పార్టీ సభ్యులే.



రు.20/-లకు వాచ్ కొందండి
రు. 147/- విలువగల రోమర్ వాచ్ మాచే కొత్తగా కనిపెట్టబడ్డతెప్పై రు. 20/- అకే కొందండి. నేడే ఆర్డరు పంపండి. Romer Agencies (AP-15) Box 1441, Delhi-6

కావలెను

ఆసాధ్య స్త్రీకి ఆశ్రయము మివ్వగలను పిలయువారు కులము, వయసు, చదువు, పూర్వ చరిత్ర వివరములతో వ్రాయవలెను. కుమారశేఖర్, బి.ఎ., కుమారభవన్ పీ.ఓ., నీలూరు.

రిజిస్టర్డు చిత్రకూట కొండమూరి 18-9-67 పూర్ణిమనాడు పాలపాడుగుడి (క్షీరం)లో తీసికుంటీడబ్బుపం, లాబ్బుపడిగం దగ్గు, పూపిరాడకపోవటం వగై రాజయమవును. బాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
Manager Sbri Mahatma Nagababa Ayurvedashram P.o Chitrakot U.P.

ఏజెంట్లు కావలెను

35% కమిషన్‌పై ప్రఖ్యాత "స్టెర్లింగ్" ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టరు విక్రయించుటకు ఏజెంట్లు కావలెను. నమూనాకు కాంపిల్ ట్రాన్సిస్టర్‌కు వ్రాయండి:—
Sterling Television Co, Post Box 1009. (APM) Delhi—6.

వాయిదాల చెల్లింపు పద్ధతిమీద ట్రాన్ సిస్టర్లు

రు. 250 విలువగల "బ్రిస్టల్" 3 బ్యాండ్ ఆల్‌వరల్డ్ ట్రాన్‌సిస్టర్‌ను వెంటనే రు. 25 చెల్లించి, కొను పద్ధతిపై పొందండి. నేడే మీ ఆర్డరును మాకు పంపండి.
Britain Agencies DAP Post Box No. 1232, DELHI-6.

అమ్మకము

డై—ఆమోనియం ఫాస్ఫేట్ N.18 P.46 ఆమోనియం ఫాస్ఫేట్ N. 20 P. 20 కాల్షియం అమోనియం నైట్రేట్ 26 N పర్పేట్, అమ్మకమునకు అభిలషిస్తాము.
వివరములకు
Box No. 2953.
C/o Andhra Patrika.
Madras—1.

తెల్ల వెంట్రుక లుండరు

పగడం మాకు ఇష్టంలేదు. కాని "మా కేశ రంజని" ఆయుర్వేదిక్ పెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగామార్చును. మొదట తెల్ల వెంట్రుకలువల్లవిగామార్చి, అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపువృద్ధిపరుచును. లాభంపొందినవారు 4000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం పొందుదలచిన డబ్బు పంపగలరు. ధర రు. 10/-
Bengal Ayurved Bhavan 55 P.O. Katri Sarai Gaya

దక్షిణ మధ్య రైల్వే
నోటీసు

రాజమండ్రి, గోదావరి పుష్కర తీర్థయాత్ర కాలమునందు రైల్వే ప్లాట్ ఫారముల మీద జన సమ్మర్దము తగ్గించుటకై రాజమండ్రి, కొవ్వూరు, గోదావరి స్టేషనులందు తేది 7-9-1967 నుండి 25-9-67 వరకు ప్లాట్‌ఫారము టిక్కెట్లు అమ్మకము నిలిపివేయబడును.
చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్.
సికింద్రాబాద్.

ఏజెంట్లు కావలెను

క్రింది పూళ్ళలో ఆంధ్రపత్రిక దినపత్రిక మరియు వారపత్రిక నమోదు భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను.

పూ	జిల్లా
పూర్ణాపేట —	పల్గొండ
కోదాడ —	,,

మేనేజర్ ఆంధ్రపత్రిక

టి, ఎం. రావు హైయ్యర్ సెకండరీ స్కూలు
భట్టిప్రోలు, (గుంటూరు జిల్లా)

పై హైస్కూలు నందు 11, 12 తరగతులకు, ఫిజికల్ సైన్సు బోధించుటకుగను, యం. యస్. సి. లేక బి. యస్. సి. (పైనింగ్ ఉన్నవూ లేకపోయినవూ) అర్హతలు గలవారి నుండి అప్లికేషన్లు యూ పెం 17వ తేదీ వరకు, స్కూలు ప్రెసిడెంటు లేక సెక్రటరీ గారలకు పంపుకొనవచ్చును. జీత, భత్యములు ప్రభుత్వ రూల్సు ప్రకారము యివ్వబడును. యూ సెప్టెంబరు 18వ తేదీన ఇంటర్వ్యూ జరుపబడి, ఉచిత అర్హత గలవారికి ఉద్యోగము ఖాయము చేయబడును. తమ అప్లికేషను, సకలు కాపీ ఒకటి డి. ఇ. వో. గారికి పంపవలెను.
తేది 5-9-'67 హెడ్మాస్టరు.

ది చిత్తూరు కో-ఆపరేటివ్ షుగరు లిమిటెడ్
పోస్ట్ బాక్స్ నెం. 42, చిత్తూరు (ఎ.పి.)

బాయిలర్లకు కావలసిన పంటచెరుకు సప్లయికి టెండర్లు కోరబడుచున్నవి.

(1) సరుగుడు పంటచెరుకు	...	150 టన్నులు.
(2) చింతపాముల పంటచెరుకు	...	250 టన్నులు.
(3) అడవి పూడు పంటచెరుకు	...	100 టన్నులు.

పై పంటచెరుకు 6'' నుండి 5'' వ్యాసము, 3 అ. నుండి 4 అ. పొడవు గలిగి, దొండబెట్టి కట్టలు చేయవలెను. వివరాలు అయిటము వారీగా తెలుపవలెను. పై కలవ 1967 సంవత్సరం సంలో ఫ్యాక్టరీ స్థలంవద్ద డెలివరీ యివ్వవలెను. టెండర్లు అందుకొనుటకు కడపటి తేది : 25 సెప్టెంబరు 1967.
ఆఫీసర్ ఇన్ చార్జి

చాగా రాజీనామాపై పాటిల్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5: ఒక విషయాన్ని గట్టిగా నమ్మడానికి శ్రీచాగ్లాకుగల ధైర్యాన్ని, దానికోసం త్యాగం చేయడానికి ఆయన సంసిద్ధతను అభినందిస్తున్నామని మాజీ రైల్వేల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ శ్రీచాగ్లా రాజీనామాపై వ్యాఖ్యానిస్తూ బొంబాయిలో అన్నారు. విశ్వవిద్యాలయ స్థాయిలో ప్రాంతీయ భాషలను ఒక స్థాయిగా ప్రవేశపెట్టడం సమాంతరమని విశ్వవిద్యాలయాల్లో ప్రాంతీయ భాషలో విద్యాబోధన అవసరమైతే తేలవని నమ్మదగిన వారిని జరగాలని ఆయన పేర్కొన్నారు.

కె ఎం. మునీ ప్రకటన

శ్రీచాగ్లా రాజీనామా, ప్రభుత్వ విద్యా విధానానికి హర్షణీయంగా తెలిపిన నిరసన అని స్వతంత్రపార్టీ నాయకుడు, భారతీయ విద్యా భవన్ అధ్యక్షుడు అయిన శ్రీ కె. ఎం. మున్షీ అన్నారు.

ఫ్రాంక్ ఆంథో వ్యాఖ్య

కేంద్ర మంత్రి వర్గంలో విజ్ఞతముందు చూపుగల సభ్యుడు అనోయాన్స్‌ని శ్రీచాగ్లా రాజీనామా ప్రస్తుటం చేస్తున్నదని, ఈ లోజున కేంద్రప్రభుత్వం హిందీ దురభిమాన కూటమికి బదీ అయిపోయి దేశాన్ని విద్యావిషయక వినాశాన్ని జాతీయ విచ్ఛిన్నతకు దారితీయిస్తున్నదని పార్లమెంటు సభ్యుడు శ్రీ ఫ్రాంక్ ఆంథోనీ ఢిల్లీలో అన్నారు.

మద్రాస్ నాయకుల ప్రకటనలు

భాషా సమస్యపై యిటీవలే రాజీనామా యిచ్చిన కేంద్ర మంత్రులు శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ ఓ. వి. అళగేశన్ ఆ తర్వాత ప్రభుత్వం యిచ్చిన హామీల ఫలితంగా రాజీనామాలు ఉపసంహరించుకున్నారనీ, అటు పిమ్మట ఆరిగిందేమీలేదనీ, ఆ చరిత్ర శ్రీ చాగ్లా రాజీనామా విషయంలో కూడా పునరావృతమవుతుందని ఆశిస్తున్నామని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై అన్నారు.

భాషా సమస్య విషయంలో అంతరాత్మ చెప్పినదాని ప్రకారం నడుచుకొనేవారు కొందరింకా కాంగ్రెస్‌లో వున్నారన్న తమ అభిప్రాయాన్ని శ్రీచాగ్లా రాజీనామా ఋజువు చేస్తున్నదని మద్రాసు న్యాయశాఖ మంత్రి శ్రీ ఎస్. మాధవన్ అన్నారు.

రాజాజీ వ్యాఖ్య

శ్రీ చాగ్లా నమ్మకాలతో పాలు పంచుకొనేవారందరూ, ధైర్యంతో అలుసనలెనై ఆ నమ్మకాలను ప్రకటించాలని ఆశిస్తున్నామని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి మద్రాసులో అన్నారు.

మనం త్రికరణ శుద్ధిగా నిజాయితీతో వర్తించడం అవసరమనీ అది ఏలాగో శ్రీచాగ్లా నమూనాపారని ఆయన చెప్పారు.

బలరాజ మధోక్ వ్యాఖ్య

శ్రీచాగ్లా రాజీనామాకు నిజమైన కారణం "మరొకటో" ఉన్నదని పత్రికాసీయా, చైనా లవిషయంలో ఆయనకు ప్రజాభిప్రాయంతో ఏకీభావం లేదని జనసంఘం అధ్యక్షులు శ్రీ బలరాజ మధోక్ అన్నారు.

కేంద్ర విద్యావిధానం దేశ సమైక్యతకు భంగకారి కాదు

చాగ్లా రాజీనామాను ఆమోదిస్తూ ప్రధాని ఇందిర వ్రాసిన లేఖలో స్పష్టీకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5: శ్రీ చాగ్లా రాజీనామాను ఆమోదిస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి శ్రీ చాగ్లాకు వ్రాసిన లేఖపూర్తి పాటమిది :

ఆగస్టు 31 వ తేదీన మీరు వ్రాసిన లేఖకు త్వరగా సమాధానం ఇవ్వలేకపోయినందుకు విచారిస్తున్నాను. కాంగ్రెస్ కార్యవర్గం సమావేశాలు, మంత్రివర్గ సమావేశాల కార్యక్రమాలలో నేను నిమగ్నమై వున్న విషయం మీకు తెలిసిందే. మీరు తీసుకున్న నిర్ణయం మార్చుకునేటట్టు చేయడానికి నేను ప్రయత్నించాను. నేటి మధ్యాహ్నం నేను మళ్లీ మీతో మాట్లాడిన సమయంలో వాస్తవానికి నేను మీకు ఒక లేఖ వ్రాస్తున్నాను. నేను ఈ లేఖ వ్రాస్తున్న సమయంలోనే మీరు మీ లేఖను పత్రికలకు విడుదలచేయడం నాకు విచారం కలిగించింది. మీరు వెలిబుచ్చిన అభిప్రాయాలు, మన విద్యావిధానం దేశసమైక్యతకు హానికరమని మీరు వ్యక్తం చేసిన అభిప్రాయం సక్రమంకాదు. అయినా నేను ఏమి అభిప్రాయపడినదీ వివరంగా ఇప్పుడు తెలియజేయడం వల్ల ఏదైనా ప్రయోజనం వుంటుందని నేను అనుకోను. భిన్నత్వం మధ్య ఏకత్వాన్ని పరిరక్షించడమే మనవిధానం. మనలో కర్తవ్యం. మీ ఇబ్బందులు ఏవైనా ఈ చర్యతీసుకొనడానికిముందు మీరు కొంత సేపువుండి, నాతోను, ఇతర మంత్రివర్గ సహచరులతోను చర్చకు అవకాశం ఇచ్చివుండవలసింది. ఏమైనా ఈ పరిస్థితుల్లో మీ రాజీనామా లేఖను ఆమోదించవలసిందిగా రాష్ట్రపతికి సిఫార్సు చేయడం కంటే ప్రత్యామ్నాయం నాకు కనుపడడంలేదు.

అత్యంత విచారంలో నేను ఇది చెస్తున్నాను. సహచరులతో ఎడబాటు హృదయాశ్చర్యం కలిగిస్తుంది. మీరు అపార గౌరవాభిమానాలు పొందినవారు. మీ నిజాయితీ శంకింప వీలు లేనిది. అత్యంత క్లిష్టసమయంలో మీరు చిత్తశుద్ధితో కృషిచేశారు. మీకు ఎల్లప్పుడు నా శుభాకాంక్షలు వుంటాయి.

(సం) ఇందిరాగాంధి.

ప్రధానికి చాగాలేఖ వివరాలు

"విశ్వవిద్యాలయాల లక్ష్యం అద్వితీయ ప్రతిభావంతులను తయారు చేయడమైనా వుండాలిగాని, పట్టు భద్రులను ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీలుగా పని చేయడం వాటి లక్ష్యం కారాదు. అధ్యాపకులను తమకు సౌకర్యం లేని భాషలో, ప్రభుత్వ ఉత్తర్వుల పేరిట తొందర తొందరగా తయారు చేసిన అస్తవ్యస్తపు పుస్తకాల సహాయంతో విద్యార్థులకు బోధన చేయమని కోరితే, ప్రతిభ అనేది ఏమైపోతుందన్న విషయం ఆలోచించ దానికి నాకు భయం వేస్తున్నది.

"ప్రాంతీయ భాషకు భిన్నమైన మాతృభాషగల విద్యార్థుల పరిస్థితి ఏమవుతుంది? చాలా నగరాల్లో బహుళ భాషా సమాజం అనివార్యంగా అనివార్యమవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రాంతీయ భాషలు ఉంటాయి. ప్రాంతీయ భాషలో బోధన ప్రారంభించిన విశ్వ విద్యాలయాల్లో ఈ భాషలు అభివృద్ధి అవుతాయి. త్రివిధ సూత్రం ఈ సమస్యను గురించి ఏ విధమైన ఆలోచనా జరగలేదు.

"ప్రాంతీయ భాషలో ప్రవేశం లేని అధ్యాపకుల పరిస్థితి ఏమవుతుంది? విశ్వవిద్యాలయాల్లో చాలా భాగం అఖిలభారత ప్రాతిపదికపై ప్రొఫెసర్లను రిక్రూట్‌చేసి ఆ విధంగా అందుబాటులో వున్న అత్యుత్తమ ప్రజ్ఞావంతులను ఉపయోగించు కోవడం జరుగుతున్నది. ఈ ప్రొఫెసర్లను విశ్వవిద్యాలయాల నుంచి బయటికి నడుపుతారా? అయిదు సంవత్సరాల తర్వాత కేవలం ఒక రాష్ట్రపు విద్యార్థులతో విశ్వవిద్యాలయాలను పూర్తిగా ప్రాంతీయం చేసి, ఆ రాష్ట్రం సరిపాదుల్ల అవసరమున్న అధ్యాపకులను నియమించడం మానివేస్తామా?

"గట్టి సన్నాహం లేకుండా త్వరగా ప్రాంతీయ భాషల్లో బోధన ప్రారంభించడంవల్ల విజ్ఞాన సాంకేతిక శాస్త్రాల అధ్యయనానికి కలుగబోవు హానికూడా నేను పేర్కొనవలసి వున్నది. ఇది విజ్ఞాన సాంకేతిక శాస్త్రాల యుగం. విజ్ఞానపరిధి విపరీతమైన వేగంతో విస్తరించిపోతున్నది.

"మానవతత్వశాస్త్రం గ్రంథాలను అనువదించినైనా అనువదించవచ్చు. కాని విజ్ఞాన శాస్త్రం విషయంలో విద్యార్థి పాఠ్యగ్రంథాలను చదవడంతోపాటు, కొత్త పరిశోధనలను కూడా ఆకళింపు చేసుకొని ముందుకు సాగవలసి వుంటుంది. విజ్ఞానశాస్త్ర పత్రికలలో విద్యార్థికి సన్నిహితత్వం వుంటేనే ఈ ఆకళింపు సాధ్యమవుతుంది. ఈ పత్రికలు యిప్పుడు ఇంగ్లీషులోను, తదితర ఐరోపా భాషలలోను మాత్రమే ప్రచురిస్తబడుతున్నాయి.

"అందువల్ల విజ్ఞానశాస్త్రానికి సంబంధించినంతవరకు, పాఠ్యగ్రంథాల తర్జుమా కూడా సమస్యను పరిష్కరించదు. పెద్దమంది విజ్ఞానశాస్త్రవేత్తలు ఆవిర్భవించి వారు తమ పరిశోధనా ఫలితాలను విశ్వవిద్యాలయాలకు లభ్యం కాగల పత్రికలలో ప్రచురించవలసి వుంటుంది. ఇది చాలా సుదీర్ఘమూ, కష్టసాధ్యమూ అయినవని. దీనికి చాలాకాలం పట్టడం తప్పనిసరి.

"అందువల్ల ఇంగ్లీషునుంచి, అకస్మాత్తుగా ప్రాంతీయభాషలకు మారితే, ప్రమాణాలు ముఖ్యంగా విజ్ఞానశాస్త్ర అధ్యయన ప్రమాణాలు పడిపోవడం జరుగుతుంది. మనం మన దేశాన్ని పారిశ్రామికంచేసి, అర్థికవ్యవస్థను సూర్యాలంచేసి, ఉన్నత ప్రతిభావంతులయిన శాస్త్రజ్ఞుల, పరిశోధన పండితుల సహాయం వారికి మనకు అవసరం.

"ఈ విద్యావిధానంవల్ల మనజాతీయతకు భంగం కలుగగల ప్రమాదాన్ని నేను ప్రస్తావించ దలిచాను. మనకు నచ్చినా నచ్చకపోయినా ఇంగ్లీషు దేశపరిపాలనలో, విద్యావ్యవస్థలో, న్యాయస్థాన వ్యవస్థలో ఐక్యత సాధించగలిగింది. హిందీ ఈ స్థానాన్ని ఆక్రమించగలిగితే వాకన్నా సంతోషించేవారుండరు.

"కాని దక్షిణాదిన తీవ్రవ్యతిరేకత ప్రదర్శిల్లుతున్నదంటే, రాజ్యాంగంలో సూచించబడిన అధికారభాషను వారిచేత ఆమోదింపజేసేంతవరకు ఈ లక్ష్యం నెరవేరదు. ఈలోగా పూర్వోక్తయంగానే సమస్యం జరుగుతుంది. మన ఐక్యతకు ఎంతో పుష్టి చేకూర్చే ప్రాంతీయ భాషాసంబంధం తెగిపోతుంది. విద్యార్థులు, ప్రొఫెసర్లు కదలిక అసాధ్యమవుతుంది.

"కేంద్రంతో పరిపాలన, కేంద్ర, రాష్ట్ర సంబంధాలు ఈ విధానంవల్ల గట్టిగా దెబ్బతింటాయి. ఉన్నతాధికార మహాసభ ఏర్పాటు జరిగినప్పుడు ఒక భారతీయుడు మరొక భారతీయుడితో ఏమన్నాడో చెప్పడానికి దుబాసీలు కావలసివచ్చే పరిస్థితిపై నాకు పీడకలల వంటి దృశ్యాలు మనోనేత్రానికి గోచరిస్తున్నాయి. అందువల్లనే, ప్రధాన విశ్వవిద్యాలయాల్లో, విద్యార్థులు అధ్యాపకులు అఖిల భారత ప్రాతిపదికన చేరతారుగనుక, ఇంగ్లీషు బోధనాభాషగా వుండటం ఒక నిబంధన కావాలని విద్యాసంఘం ప్రతిపాదించింది.

"విదేశీ వ్యవహారాలమంత్రిని గనుక నాకు విద్యలో ఎట్టి సంబంధం లేదని అనవచ్చు. కాని సమిష్టి బాధ్యతలో సమ్మిళితం వున్నదాన్ని గనుక, ప్రభుత్వ విద్యావిధానంవల్ల నా స్నేహితుడు డాక్టర్ త్రిగుణసేన్‌కు ఎంత బాధ్యత వుందో నాకూ అంతబాధ్యత వున్నదని నేను అనుకుంటున్నాను.

"ప్రభుత్వంలో వుండి, దాని విధానాన్ని విమర్శించడం నాకు యిష్టం లేదు. నా అభిప్రాయం ప్రకటించుకునే స్వేచ్ఛ నాకు వుండాలని నేను కోరుతున్నాను. అందువల్ల ప్రభుత్వంలో నా సభ్యత్వానికి రాజీనామా సమర్పిస్తున్నాను.

"ఒకరిని విడిచిపెట్టవలసినే విధానాన్ని కలిగిస్తుంది. మిమ్మల్ని, నా యితర సహచరులను విడిచిపోవటం నాకు విచారాన్ని కలిగిస్తున్నది. ఇంతకన్నా సంతోషకరమైన పరిస్థితుల్లో ఈ ఎడబాటు వస్తే బావుండేదని నేనిప్పుడు అనుకుంటున్నాను.

"సమం తీసుకొంటున్న చర్యలు వెనక్కి త్రిప్పడానికి సిబులేనివని నేను గట్టిగా అభిప్రాయపడుతున్నాను. చాల విషయాల్లో ప్రభుత్వ విధానంలో సరిపాట్లు వుంటే సరిదిద్దవచ్చు. విద్యావిషయంలో యిది సాధ్యం కాదు. ఈ పొరపాటు ఫలితం లక్షలాది ప్రజల పైనపడుతుంది. అంతేకాక ప్రస్తుత చిక్కులను, బత్తిడులను మాత్రమే ఆలోచించి భవిష్యత్తును గురించి ఎలినంతగా ఆలోచించక పోవడం ఒకజాతివారకు బాధపడవచ్చు.

"ఈ లేఖను పత్రికలకు విడుదల చేయడానికి మీరు అనుమతి యిస్తారని ఆశిస్తున్నాను."

11న అసెంబ్లీకి పతిపక్షాల ఊరేగింపు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 6: ఆహార విషమ పరిస్థితి, కొత్త భూమిశిస్తు బిల్లు, ఉద్యోగాల పరిస్థితి, నీటివన్నులు పెంచేందుకు నిరసనగా సెప్టెంబర్ 11వ తేదీన ప్రతిపక్షాలు రాష్ట్ర శాసనసభకు సంయుక్త పూరేగింపు జరపనున్నాయి.

వామ్నార్, ముషీరాబాద్, కైరతాబాద్, సికింద్రాబాద్‌లనుంచి ప్రారంభమయ్యే ఈ పూరేగింపు శాసనసభద్వారం వద్దకు చేరటానికి విశేష మవుతుంది. ఆ తర్వాత ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి ఒక వినతిపత్రం సమర్పించడం జరుగుతుంది.

ప్రతిపక్షాలు చేసిన 'చలో అసెంబ్లీ' విజ్ఞప్తిని అనుసరించి ఈ పూరేగింపు జరుగుతున్నది.

—:o:—

రాష్ట్ర అభివృద్ధి ఋణం వసూలు పూరి

హైదరాబాద్, సెప్టెంబరు 5: 1970 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణం వసూలు నేటితో ముగిసినట్టు ప్రభుత్వం నేటి రాత్రి ప్రకటించింది.

శ్రీ శంభుప్రసాద్

విజయవాడ, సెప్టెంబర్ 6: ఆంధ్ర పత్రిక సంపాదకులు శ్రీ సిలేక శంభుప్రసాద్ ఈ ఉదయం కలకత్తా మెయిల్‌లో ఇక్కడకు వచ్చారు.

ప్రదానిచే ప్రణాళికా శాఖ స్వీకృతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6: కేంద్ర ప్రణాళికాశాఖను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిర్వహించగలరని నేడు అధికారికంగా ప్రకటించారు.

ప్రణాళిక సంఘం పునర్వ్యవస్థీకరణ అనంతరం ప్రణాళికా మంత్రిత్వశాఖ, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి బాధ్యతల నుండి ఆశోక్ మెహతా విముక్తి పొందిన అనంతరం యీ నూర్పు జరిగింది.

శ్రీ అశోక్ మెహతా పెట్రోలియం, రసాయనాలు, సాంఘిక సంక్షేమశాఖామంత్రిగా వ్యవహరిస్తారు. అదే శాఖతో సహాయమంత్రిగా శ్రీ రఘురామయ్య వ్యవహరిస్తారు.

యు. ఎస్. ఐ. వార్తాసంస్థ యీవిధంగా తెలియజేస్తున్నది :

కేంద్ర ప్రణాళికా సాంఘిక సంక్షేమశాఖలో సహాయమంత్రిగావున్న శ్రీ రఘురామయ్య యిటీవలే పెట్రోలియం, రసాయనాశాఖలో సహాయమంత్రిగా వ్యవహరిస్తారు.

ప్రధాని శ్రీమతి గాంధి యిదివరలో అణుశక్తిశాఖ మంత్రిగా వున్నారు. నిదేశాంగశాఖ మంత్రిత్వసహాయి శ్రీ చాగ్లా రాజీనామాచేసిన అనంతరం ఆమె నిన్న ఆ శాఖనుకూడా స్వీకరించారు.

ప్రణాళిక తమలపట్ల శ్రీమతిగాంధి అసంతృప్తులై వున్నట్టు తెలుస్తున్నది. పునర్వ్యవస్థీకరించిన అనంతరం ప్రణాళికా సంఘం సమావేశంలో ప్రధాని ప్రసంగిస్తూ ప్రణాళికా సంఘంపై దేశంలో యిప్పుడు వినవస్తున్నంత తీవ్రంగా విమర్శలు ఎన్నడూ లేవని, ప్రజల విశ్వాసం చూరగొనేదానికి చర్యలు గైకొనాలనీ పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

ప్రణాళిక అమలు పటిష్టం చేయ వానిచే ప్రధాని స్వయంగా ప్రణాళికాశాఖను స్వీకరించినట్లు తెలుస్తున్నది.

ఎగుమతుల అభివృద్ధి సంస్థ

(1 వ పేజీ తరువాయి)

లాండ్, జర్మనీ, ఇటలీ దేశాలకు వెడతారు. ఆయన అక్టోబర్ 5 న తిరిగి వస్తారు.

తమ విదేశ పర్యటనను గురించి వివరిస్తూ, ఇందుకు నాలుగు ఉద్దేశాలు ఉన్నాయన్నారు. ఆ దేశాలకు ఎగుమతులకుగల అవకాశాలను పరిశీలించడం, వారనుసరిస్తున్న ఎగుమతి అభివృద్ధి చర్యలను, విధానాలను, పరిశీలించడం, విదేశాల సహకారంతో మన రాష్ట్రములో పరిశ్రమల స్థాపనకుగల అవకాశాలను పరిశీలించడం, వ్యవసాయ, ఆటవీ, సముద్ర సంపదలపై ఆధారపడే పరిశ్రమలు పని చేస్తున్న తీరును తెలుసుకోవడం, ఆంధ్రలో అన్ని రకాల సంపదలు సమృద్ధిగా ఉన్నందువల్ల ఆంధ్రనుంచి ఎగుమతులకుగల అవకాశాలను పరిశీలించవలసినదిగా విదేశవాణిజ్యానికి సంబంధించిన భారతీయ సంస్థను రాష్ట్రప్రభుత్వం కోరిందనీ, వీరు మూడు రోజుల క్రితమే తాత్కాలిక నివేదికను సమర్పించారనీ ఆయన తెలిపారు.

పశ్చిమ యూరప్, సంయుక్త అరబ్ రిపబ్లికు, సింహళం, అమెరికా మున్నగు దేశాలలో మిర్చికి గిరాకీగా ఉన్నందున వాటి ఎగుమతికి చర్యలు తీసుకోవాలనీ, జీడిమామిడి, దనియాలు ఎక్కువగా పండించాలనీ, కూరల పొడి తయారుచేసే ఫ్యాక్టరీలను నెలకొల్పాలనీ చింతపండును దిగుమతి చేసుకునే దేశాలలో మార్కెట్లసర్వేజరపాలనీ నారు సిఫార్సుచేశారు. టిడిపంటనుఉత్పత్తిరాసే రాష్ట్రాలు సమిష్టిగా ఎగుమతి సంస్థను నెలకొల్పుకోవాలనికూడా సూచించారు.

కొండపల్లి బొమ్మలు, నిర్మల్ కళాఖండాలు, కలంకారి అద్దకాలు, సాధారణవినియోగమున్నగు వాటి ఎగుమతులను అభివృద్ధిచేయాలని ముఖ్యంగా పేక చర్మాల గానింగ్‌లో శిక్షణ నిర్వాటుచేయాలనీకూడా వీరు సూచించారు.

ఆహార ధాన్యాల దొంగ రవాణా

అలవాటుగా సాగించే వ్యక్తి అరెస్టు

హైదరాబాద్, సెప్టెంబర్ 5: గద్వాలలోనూ నుంచిఅలవాటుగాఇతరరాష్ట్రాలకుఆహారధాన్యాలను దొంగరవాణాచేసే వ్యాపారస్థుడుఅని చెప్పబడిన మెతుకు సత్యనారాయణ అనే వ్యక్తిని మహబూబ్‌నగర్‌జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్.ఎ. అరెస్టుచేయించి, నిర్బంధంలోకి తీసుకోవలసినదిగా ఉత్తర్వులిచ్చారు.

సత్యనారాయణను అదివారంనాడు నిర్బంధంలోకి తీసుకొనడం జరిగింది. ఆయన ప్రస్తుతము సెంట్రల్ జైలులో నిర్బంధంలో ఉంచబడ్డారు.

ప్రత్యేక నిరపరిశోధక విభాగం పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పి.వి. రంగయ్య నాయుడు అందించిన సమాచారం ఆధారించి డిటెన్షను ఉత్తర్వు జారీచేయబడింది. అంతకుముందు తీసుకోబడిన చర్యల తరువాత కూడా శ్రీ సత్యనారాయణ తన అలవాటునుంచి విరమించుకోకుండా, బిల్లులో అత్యవసర వస్తువుల సప్లయికి ఆటంకం కలిగించే తన అనీతి చర్యలను కొనసాగించినట్టు పై సమాచారంలో తెలియజేయబడింది.

చైనా సాంస్కృతిక విప్లవం

మరో 21 నెలలు కొనసాగింపు: ఉపప్రధాని ప్రకటన

టోక్యో సెప్టెంబరు 5: చైనాలో మావో సేటుంగ్ ప్రారంభించిన సాంస్కృతిక విప్లవం మరో 21 నెలలు సడవగలదని ఉపప్రధాని, భద్రతామంత్రి అయిన షేపూ ప్రకటించినట్లు తెలుస్తున్నది.

పెకింగ్‌లో గోడపత్రాలపై వ్రాసిన దానిప్రకారం శ్రీషే పై ప్రకటన చేసినట్లు తెలుస్తున్నదనినికాసీ షింబున్ విలేఖరి వ్రాస్తున్నారు.

1966 జూన్‌లో ప్రారంభమైన సాంస్కృతిక విప్లవం గురించి మావో అనుచరుడైన మంత్రి ఒకరు బహిరంగంగా ప్రకటించటం యిదే ప్రథమమని ఆ విలేఖరి వ్రాస్తున్నారు.

ఈ సంవత్సరం ఏప్రిల్, మే, జూన్ నెలలో సాంస్కృతిక విప్లవం తుదిదశకు చేరుకోనలదు యిప్పటివరకూ మావో అనుయాయులు ప్రకటిస్తూ వచ్చారు.

హైదరాబాద్, సెప్టెంబరు 6: నాగార్జున సాగర్ ప్రాజెక్టు సందర్శించవలసినంతరం రాష్ట్ర పతి డా. జకీర్ హుస్సేన్ నేడు హైదరాబాద్ చేరుకొన్నారు. ఆయన 8 వ తేదీన ఢిల్లీ వెడతారు.

అత్యావసరం కాని రైలు సర్వీసులు తగ్గింపు

బొగ్గు సప్లయి పరిస్థితి క్లిష్టత కారణంగా రైల్వే మంత్రిత్వ శాఖ నిర్ణయం

బొగ్గు నిల్వలను దాదాపు చేసేందుకుగాను అత్యావసరంగాని రైలు సర్వీసులను తగ్గించాలని నిర్ణయించినట్లు రైల్వే మంత్రిత్వశాఖ నేడు ప్రకటించింది.

కొన్ని పెద్ద బొగ్గుగనుల యజమానులు అనుసుంజనమైన పరిమాణంలో అధిక ధరలకుతప్ప బొగ్గు సప్లయిచేయబోమని తెలపడంవల్లను, గత ఆరు రోజులుగా బొగ్గు సప్లయిని పూర్తిగా నిలిపివేయటంవల్లను రైల్వేశాఖ ఈ నిర్ణయం గైకొన్నది.

తప్పనిసరి అయి రైల్వేశాఖ ఈ నిర్ణయం గైకొన్నదని, అయితే లూబ్రికాన్టాలు, పెట్రోలియం, నూనె ఉత్పత్తులు మొదలైన అత్యవసర వస్తువుల రవాణా, ఇతోధిక ప్రాముఖ్యంగల ప్రయాణీకుల సర్వీసులు పూర్తిగా నిర్వహించటం జరుగుతోందని, రైల్వేశాఖ పత్రికా ప్రకటన తెలుపుతున్నది.

డీసెల్, విద్యుచ్ఛక్తి రైళ్లను గరిష్ట పరిమితిలో ఉపయోగించడంద్వారాను, బొగ్గు వినియోగంలో బాగా పొదుపు చేయడంద్వారాను ఈ లక్ష్యాన్ని సాధించాలని రైల్వేశాఖ ఉద్దేశిస్తున్నది.

బొగ్గుగనుల యజమానుల సంఘం సంయుక్త కార్యవర్గం అనుసరిస్తున్న అసమంజసమైన ధరలు మెరుగుపడిన వెంటనే, ప్రస్తుతం తగ్గించబడుతున్న రైలు సర్వీసులు పునరుద్ధరించబడతాయి.

—:o:—

బీహార్ మంత్రివర్గం విస్తరణ

ముఖ్యమంత్రి సిన్హా ప్రకటన

పాట్నా, సెప్టెంబర్ 5: బీహార్‌లోని ఐక్యసంఘటన మంత్రివర్గంలో గురువారం నాడు ఒకరిద్దరు కేబినెట్ మంత్రులు, ముగ్గురు సహాయ సహాయ మంత్రులను అదనంగా చేర్చుకొనడం జరుగుతుంది.

అయితే వీరి ప్రమాణస్వీకారం గవర్నర్‌కు అనుకూలమైన తేదీన జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ ఎం. పి. సిన్హా యు. ఎస్. ఐ. విలేఖరితో మాట్లాడుతూ, "కొందరు ప్రముఖ కాంగ్రెస్‌వాదులు" ఐక్యసంఘటనలో చేరబోతున్నట్టు తెలిపారు.

అవసరమని భావించినచో, కాంగ్రెస్‌నుంచి చీలిపోయినవారిని మంత్రివర్గంలో చేర్చుకొనడానికి శ్రీ సిన్హాకు ఐక్యసంఘటన సమన్వయ సంఘం అధికారమిచ్చింది.

—:o:—

ప్రభుత్వ కళాశాలల అధ్యాపక సంఘం నూతన కార్యవర్గం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 5: 1967-68 సంవత్సరానికి ప్రభుత్వ కళాశాలల అధ్యాపక సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా శ్రీయుతులు ఎస్. శ్రీధరస్వామి, ఇ.వి. రత్నయ్య ఎన్నికయ్యారు.

ఈ క్రింది కార్యనిర్వాహక సభ్యులు కూడా ఎన

ముఖ్య ఆర్థిక చర్యల పరిశీలన వాయిదా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5

నిత్యావసరాలు, వంటల దాలుబడి అదనాశాలు, విదేశీ సహాయం పద్ధతి, ప్రస్తుతం అమలులో వున్న ద్రవ్య విషయక క్రమశిక్షణ ప్రభావాలను మరింత వాస్తవికతా యుతంగా మదింపు చేసేవరకు ముఖ్యమైనఆర్థిక చర్యల పరిశీలనను ప్రభుత్వం వాయిదావేసినట్లు తెలుస్తున్నది.

మూడు మాసాలలో మార్కెట్‌కు రానున్న పంటల పరిస్థితి బాగున్నట్లు ప్రస్తుతం కూడ సూచనలు కానవస్తున్నందున, ఉద్యోగులకు ధనరూపేణా కరవుభత్యం చెల్లింపు విషయంలో ప్రభుత్వం చూపిన వైఖరిపట్ల, వేతనాలు, లాభాలను కలిపే పాక్షిక పథకానికి యిటివలలో వున్న సామంజస్యం ప్రస్తుతం ఉండదని ఉన్నతస్థాయివర్గాలవారు అభిప్రాయపడుతున్నట్లు తెలియవచ్చింది.

ఇదిలా వుండగా అత్యవసర వస్తువుల చట్టం అమలుపై ఒక ఆర్డినెన్స్‌ద్వారా పటిష్టం చేసేందుకు ప్రభుత్వం నిశ్చయించింది.

వ్యాపకులపై సామాజిక అదుపు, సాధారణ శిక్షా జాతీయీకరణపై ఉన్నతస్థాయి చర్చలు ఆర్థికమంత్రి పురోగామ్యప్రతిపాదనలు చేసేదాకు చేరుకోవలేదని తెలుస్తున్నది.

అందువల్ల శ్రీ మొరార్జీ అక్టోబరు 6 వ తేదీన విదేశాలనుంచి వచ్చిన తర్వాతనే వ్యాపకులు సాధారణ భీమాలను చట్టబద్ధమైన, పరిపాలనా సంబంధమైన చర్యలద్వారా సామాజిక అదుపులోనికి తెచ్చేందుకు ఆర్థికశాఖకుగల మిగు ఖిప్రాయాలపై తదుపరి పరిశీలన జరుగుతుంది.

అక్టోబరు ఆఖరువారంలో భోపాల్‌లో జరగనున్న ఏ. ఐ. సి. సి. సమావేశంలో ఈ సమస్యలపై ప్రధానంగా చర్చజరుగుతుందనిభావించబడుతున్నది.

భారత్‌కు జపాన్ 4.5 కోట్ల డాలర్ల బహుమతి సహాయం

టోక్యో, సెప్టెంబరు 5 : ఈ ఏడాది భారతకు జపాన్ నాలుగున్నరకోట్ల డాలర్ల మేరకు ఎల్‌లూపంలో యిచ్చే ఋణసహాయానికి సంబంధించిన లాంఛనప్రాయమైన ఒప్పందంపై నేటి మధ్యాహ్నం యిక్కడ సంతకాలు జరిగాయి.

ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిపిన భారత ఋణదాతల బృందం సమావేశంలో జపాన్ అధికారపూర్వకంగా ఈ ఋణం యిస్తానని వాగ్దానం చేసివున్నది.

భారత రవాణాసహాయమంత్రి శ్రీ జి. సి. అజ్మానీ, భారత తరపున, జపాన్ ఆర్థిక సహకార వ్యవహారాలశాఖ డైరెక్టర్ శ్రీ షిగేరు హిరోటా జపాన్ తరపున ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఈ ఋణానికి సాలినా 5½ శాతం ఏడ్డీ చెల్లించవలసి వుంటుంది. ఋణం తిరిగి చెల్లింపు వ్యవధిని 18 సంవత్సరాలకు పెంచారు.

ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ యిటీవల జపాన్ వెళ్లినప్పుడు, ఎన్‌ఎల ఋణాల విషయంలో ఉదారమైన పై కొత్త సవరణలు ప్రకటించబడ్డాయి.

పశ్చిమజర్మని ఆర్థిక సహాయం తగ్గే సూచన

భారతకు సాలుగల ప్రణాళికాకాలంలో పశ్చిమజర్మనీయిచ్చే ఆర్థిక సహాయం మూడవ ప్రణాళికాకాలంలో యిచ్చినదానిలో సగం ఉండే అవకాశం వున్నదని, బాన్‌నుంచి యు. ఎన్. ఐ. విలేఖరి తెలియజేస్తున్నాడు. 3 వ ప్రణాళికలో పశ్చిమజర్మని భారతకు 260 కోట్ల డచ్‌మార్కులు సహాయం చేసింది.

పశ్చిమజర్మని ప్రస్తుతం ఎదుర్కొంటున్న తీవ్రమైన ఆర్థికసమస్యలవల్ల ఈ సహాయం తగ్గుదల సంభవిస్తున్నది.

రాధాకృష్ణన్ 79 వ జన్మదినోత్సవం

మద్రాసు, సెప్టెంబరు 5: మాజీరాష్ట్రపతి రాధాకృష్ణన్ నేడు తన 79 వ జన్మదినోత్సవాన్ని మైలాపుర్‌లోని తన నివాసభవనం "గిరిజ"లో ప్రశాంతంగా గడుపుకున్నారు. నేడు ఉపాధ్యాయ జన్మదినోత్సవ సందర్భంగా పెక్కు ఉపాధ్యాయ సంస్థల ప్రతినిధులు డాక్టర్ రాధాకృష్ణన్‌కు శుభాకాంక్షలు పంపారు.

రాష్ట్రపతి జాకీర్‌హుస్సేన్, ఉపరాష్ట్రపతి వి. వి. గిరి నుంచి అనేకమంది నుంచి ఆయనకు శుభాకాంక్షలు అందినవి.

డాక్టర్ రాధాకృష్ణన్ గౌరవార్థం ప్రత్యేక 15 పైసల ఉపశీలబిళ్ళను రాష్ట్ర గవర్నర్ కేర్నాక్ ఉజ్జల్‌సింగ్ నేడు రాజాజీ హాలులో విడుదల చేశారు. ఈ నిధికు కేంద్ర సమాచార మంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ అధ్యక్షత వహించారు.

అసన్‌సోల్‌లో బాష్పవాయువుప్రయోగం

కలకత్తా, సెప్టెంబరు 5: అసన్‌సోల్‌లో విద్యార్థుల సంఘం తెరవగొట్టేందుకు పోలీసులు నేటి మధ్యాహ్నం 24 రౌండ్లు బాష్పవాయువును ప్రయోగించాని ఇక్కడ సమాచారం తెలుస్తున్నది.

నిన్న కొందరు విద్యార్థులకు, బస్ కండక్టర్లకు సంఘర్షణ జరిగినది. కొందరు విద్యార్థులను బస్ కండక్టర్లు కొట్టినట్లు ఆరోపించబడింది. సంఘటనకు బాధ్యుడైన బస్ కండక్టర్ల సంఘం కార్యదర్శిని అరెస్టు చేయాలని కోరుతూ నేటి ఉదయం బస్సులపై విద్యార్థులు రాళ్ళు రువ్వినపుడు అందుకు నిరసనగా కండక్టర్లు పనిని నిలిపి వేశారు.

కర్ఫ్యూ విధింపు

నేడు స్థానిక విద్యార్థులు, బస్ కండక్టర్లు ప్రయివర్గ మధ్య తీవ్రసంఘర్షణలు జరిగిన ఫలితంగా నేటి రాత్రి 8 గంటలనుండి 11 గంటల వేపు కర్ఫ్యూ విధించారు. 144 సెక్షన్‌కూడా విధించారు.

దొంగ వ్యాపారస్తుల శిక్షా పరిమితి పెంపు

అత్యవసర వస్తువుల చట్టాన్ని పటిష్టంచేస్తూ ఆర్డినెన్స్ : కేంద్ర మంత్రివర్గం ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5 :

అత్యవసర వస్తువుల చట్టంక్రింద అక్రమ నిల్వదారులు, దొంగ వ్యాపారస్తులను శిక్షించడానికి ఉన్న ఏర్పాట్లను పటిష్టం చేయడానికి రూపొందిం ఒక ఆర్డినెన్స ముసాయిదాలోని ఏర్పాట్లను కేంద్ర మంత్రివర్గం నేడు ఆమోదించింది.

రాష్ట్రపతి ప్రస్తుతం హైదరాబాదులో వున్నందున, ఒకటి రెండు రోజుల్లో ఈ ఆర్డినెన్స్ జారీ అవుతుంది.

అక్రమ నిల్వదారులు, దొంగ వ్యాపారులకు కైదు శిక్ష పరిమితిని మూడు నుంచి ఐదు సంవత్సరాలకు పెంచడం జరుగుతున్నది.

అనుమతించబడిన దానికన్నా ఎక్కువ సరకు నిల్వచేసిన ఉత్పత్తి దారులను కూడా శిక్షించడానికి ఈఆర్డినెన్స్ ప్రకారంఏర్పాటున్నది.

అత్యవసర వస్తువుల చట్టంక్రింద పరిధిలోనికి వచ్చే సరకుల చేయడానికి ఆలవాటు పడిపోయినవారివారువ్యాపారంచేసేముందుపై యిక ముందు వ్యాపారం చేసే వీలు లేకుండా నిషేధించడం జరుగుతుంది. ఇలాంటివారిని ఏ వ్యాపారమూ చేయడానికి వీలులేకుండా నిషేధించాలనిమొదట్లో అనుకున్నారుగాని, అందుకు రాజ్యాంగ సంబంధమైన చిక్కులు వుండడంవల్ల ఆపని చేయడంలేదు.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5: భారతలో నివియట్ రాయబారి పదవిని స్వీకరించేందుకు శ్రీనికోలస్ ఎం.విగ్నోనేడు యిక్కడకు వచ్చారు. ఇటీవల అల్జీర్స్‌లో రష్యా రాయబారిగా నియమింపబడిన జనెడిక్టోవ్ స్థానంలో ఏగ్నో యిక్కడకు వచ్చారు.

ప్రణాళికపట్ల ప్రజల విశ్వాసం

ప్రధాని అభ్యర్థన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:

మరింత సుస్పష్టమైన ఫలితాలను ప్రదర్శించినపుడే స్థానింగ్‌పట్ల ప్రజలలో విశ్వాసం పునరుద్ధరించడం సాధ్యమని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు ప్రణాళికా సంఘం కొత్త సభ్యుల తొలి సమావేశంలో చెప్పారు.

మధ్యలోనవారాలు తీసినపుడే మన భవిష్యత్తుపట్ల ప్రజలు దాన్నంగా విశ్వాసం చూపగలరని ఆమె అన్నారు.

"మనం క్లిష్టపరిస్థితులను ఎదుర్కొంటున్నాం. మనజాతి చరిత్రలో క్లిష్ట సమయంలో ప్రణాళికాసంఘం తనపని ప్రారంభిస్తున్నది. ఆర్థిక, సాంఘిక సమస్యలపట్ల కొత్తదృక్పథం వెల్లడిస్తున్నది. మన లక్ష్యాలను నైపుణ్యంతో ఎన్నుకున్నామనే నంతృప్తితో పురోగమించాలి.

ప్రణాళికా సంఘం నిర్వహణ తీరుపట్ల మనం గర్వించవచ్చునని, కాని 20 ఏళ్లలో సాధించినది గమనిస్తే కొంతమేరకు నిరాశకలుగుతుందనే మేనని ఆమె అన్నారు. దేశ జీవనంలో 20 ఏళ్లు తృటిప్రాయం కావచ్చునని, కాని ఒక తరం జీవనంలో అది చాల పెద్దలెక్క అని అన్నారు. ఇతరుల అనుభవాలను మనం తెలుసుకుని, దానిని సక్రమంగా వినియోగించుకునే చర్యను రూపొందించుకోవాలని ఆమె చెప్పారు.

ప్రణాళికా సంఘంపై విమర్శలను గురించి ఆమె ప్రస్తావిస్తూ, ఇప్పుడు తీవ్రంగా దాడి లోగడకంటే చాల తీవ్రంగా వున్నదన్నారు. "ప్రణాళిక సాధనం—ప్రగతి ఫలితం. సుస్పష్టమైన ఫలితాలను అధికంగా ప్రదర్శించడం ద్వారానే ప్రణాళికపట్ల ప్రజలలో విశ్వాసాన్ని పునరుద్ధరించగలం. అందువల్ల ప్రజల సమస్యలు పరిష్కరించడమే ప్రణాళికా రచయితల లక్ష్యం" అని ఆమె అన్నారు.

1968 ఫిబ్రవరిలో సాధారణ బడ్జెట్ సమర్పించేలోగా 1968—69 వార్షిక ప్రణాళికలో సమతుల ప్రతిపాదనలు రూపొందించాలని నేటి ప్రణాళికాసంఘం సమావేశంలో నిర్ణయించారు. రాగల ఒకటి, రెండు మాసాలలో 1968—69 వార్షిక ప్రణాళికకు సంబంధించిన పనికి ప్రాధాన్యం ఇస్తారు.

రాగల ఆరుమాసాలలో ఆర్థిక సుస్థిరత సాధనలక్షణంకన్న ప్రధానంగా భావించబడింది. నాల్గవ ప్రణాళికపని కొంతకాలానికి వాయిదా వేయాలని నిశ్చయించారు.

పునర్నిర్మించిన జాతీయ అభివృద్ధిమండలి సమావేశం 1967— నవంబర్ నెలాఖరులోగా, ఆరవాలని కూడా నిశ్చయించారు.

ఆచార్య గాడ్గిల్ ఈ సమావేశంలో మాట్లాడుతూ ధరలపై అదుపు, ఆహార ధాన్యాల సేకరణ, పంపిణీ, దిగుమతులపై పరిమితులు పగుమతులకు ప్రోత్సాహంవంటి ప్రధానమైన స్వల్పకాలిక విధానాలను ప్రణాళికా సంఘం కూడా పరిశీలించవలసివున్నదన్నారు.

ఈ ఏడాది వర్షాలు బాగా పడినందున ధరలపరిస్థితి మెరుగుపడుతుందని, ఏప్రిల్ తర్వాత మళ్ళీ ధరలు మామూలుగా పెరగకుండా పనే మార్గాలలోగా అనుచర్యలు తీసుకోవలసి వున్నదని అన్నారు.

ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ మాట్లాడుతూ, ఈ ఏడాది అక్టోబర్ మధ్యకాలానికి వ్యవసాయరంగంపరిస్థితి సుస్పష్టం కాగలదన్నారు.

అనమయానికి విదేశీ సహాయం స్వరూపం కూడా వెల్లడికాగలదని చెప్పారు.

సమస్యల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం, ప్రణాళికా సంఘం మధ్య అవ్యవధిగోష్ఠి స్థాయిలో సంబంధాలు పరిరక్షించబడగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

భరణాల రద్దుసమస్య

మాజీ రాజాలతో చర్చకు చవాణ్‌కు అధికారం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5 : రాజభరణాల రద్దు విషయంలో మాజీ సంస్థానాధీశులతో తగువిధంగా సంప్రదింపులు ప్రారంభించే అధికారాన్ని దేశీయాంగమంత్రి శ్రీ చవాణ్‌కు కేంద్రమంత్రివర్గం నేడు యిచ్చింది.

కేంద్రమంత్రివర్గం నిన్న జరిపిన యిటీవల సమావేశంలో ఈ నిర్ణయం జరిగినట్లు తెలుస్తున్నది.

వివాన విమానంలో 34 మంది మృతి

పాలిస్సు (నోవాస్కాసియా), సెప్టెంబరు 5— 69 మంది ప్రయాణంచేస్తున్న జెకోస్లవేకియా విమానం ఒకటి, న్యూఫౌండ్‌లాండ్‌లో "గాండర్" అనే పట్టణ సమీపంలో కూలిపోయిందని, ఆచూకీర్లక్షణాలవ్యవహారాలకు సంబంధించినఅధికారులు నేటికళ్లడతెలియచేశారు.

ఈ ప్రమాదంలో 34 మంది మరణించారని, 35 మంది గాయపడ్డారని పోలీసులు చెప్పారు.

మూత్రవ్యాధి (డయాబిటిస్) రోగులకు మహదవకాశం!

అమ్మకానికి— పంచదారఏమ్మాతం నిషేధం లేదు.

అతిమూత్రం, ఆకలిమ్రుక, ఉపశాంత, గుండె కవ్వ, మూత్రంలోపల స్వాస్థ్యం ఉన్నుట, ఎద్దుర లేకపోవుట, దృష్టిదోషం కార్తు, శరీరమంతా బాగ, చలి తిరుగుట, నడకోగేవు తగ్గుట, దినదినమూ ఆరోగ్యము క్షీణించుట ఈ వ్యాధియొక్క లక్షణములు. ఈ వ్యాధిగ్రస్తులు జాగ్రతచేయుటగాని, లేక మంచి చికిత్స పొందకుండినగాని క్షయ, పక్షవాతము, రాచపుండ్లు, క్యాన్సర్, హృదోగము ఇత్యాది బాధలకు గురి కావలసివస్తుంది. భారతదేశంలో ప్రఖ్యాతిగాంచిన డయాబిటిస్ స్పెషలిస్టు శ్రీ ఎన్. ఎం. కాద్రి చక్కెర వ్యాధినుండి బాధపడుతున్నవారి కోరికపై ఇప్పుడు రాజమండ్రికి విచ్చేసి యున్నారు. బహుకొద్ది మోతాదులోనే గుణము కనుపించుట ఈ మందును వారి వంశపారంపర్యంగా రోగులకు ఇస్తూ, వ్యాధి నశింపచేస్తూ వున్నారు. ఇట్టి సదవకాశము మరల ఎప్పుడూ రాదని గుర్తుంచుకోండి!

M. S. పాషా, మేనేజరు, C/O హోటల్ అప్సర, గోదావరి స్టేషన్ దగ్గర రాజమండ్రి (పోస్ట్ : 827). హెడ్డాఫీసు : హైదరాబాద్

సంప్రదించు వేళలు : ఉ. 9 నుండి 1 గం. సా. 4 నుండి 7 గం. వరకు.

(ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు.)

మేధావులుపల్లెప్రాంతాలువదలి పట్టణాలకుపాకేధోరణి మానాలి

డాక్టర్ త్రిగుణసేన్ హితవు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 5 : దేశంలో అధికసంఖ్యాకులు నివసించే గ్రామీణప్రాంతాలు వదలి పట్టణాలకు నగరాలకువెళ్లే ధోరణిని మేధావులుగల పౌరులు విడనాడాలని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ త్రిగుణసేన్ నేడు హెచ్చరించారు.

సాంఘికాభివృద్ధిమండలి ఆధ్వర్యంలో — యునెస్కో రిసెర్చి ప్రాజెక్టు, ఇండియా ఇంటర్నేషనల్ సెంటరు, హైదరాబాద్‌శాఖకు ప్రారంభోత్సవం చేసిన సందర్భంగా డాక్టర్ సేన్ పై విధంగా చెప్పారు.

ఇండియా ఇంటర్నేషనల్ సెంటరు అధ్యక్షుడు శ్రీ పి. డి. దేశ్‌ముఖ్ డాక్టర్ త్రిగుణసేన్‌కు స్వాగతం చెప్పారు.

సాంఘిక అభివృద్ధిమండలి డైరెక్టరు శ్రీమతిదుర్గాబాయ్ దేశ్‌ముఖ్‌మాట్లాడుతూ, అంతర్జాతీయ అవగాహన, సాంఘిక అభివృద్ధి, సెంపాందించటం మండలి ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

అహింస, సాంఘిక అభివృద్ధి సెంపాందించుటలోని వ్యయప్రయాసలు, సాధించిన ప్రయోజనాలు, పట్టణ ప్రాంతాలలో సామాజిక అభివృద్ధి మొదలయిన అంశాలపై, మండలి అనేకాంశాల పరిశీలనలు జరిగినవనిఆమెపేర్కొన్నారు.

ఢిల్లీలో కూర్చొని యీ పరిశోధనలు జరపటం మనకు ప్రయోజనం వుండదనే ఉద్దేశంతో, హైదరాబాద్‌వంటి తటిదర నగరాలకు యీ కార్యకలాపాలను విస్తరించాలని సంకల్పించినట్లు ఆమె పేర్కొన్నారు.

హైదరాబాద్ పరిసరాల్లో 8 లేక 9 జిల్లాలలో కూడా యిట్టి పరిశీలనలు సాగించాలని సంకల్పించినట్లు చెప్పారు.

డాక్టర్ త్రిగుణసేన్ తమ ప్రసంగం కొనసాగిస్తూ, గ్రామాలు వదిలి పట్టణాలకు, పట్టణాలు వదిలి నగరాలకు వెళ్ళటానికి ప్రజలకు విద్యబోధించటం అసలైన నిర్వహించబడటంలేదని అడుగ అన్నారు. నగరంలో వుండేరూరు ప్రధానమైన మెట్రోపాలిటన్ నగరాలకు, అక్కడివారు "మేధావుల కేంద్రం" అయిన ఢిల్లీకి బయలుదేరుతున్నారని, ఇది అవాంఛనీయమని డాక్టర్ సేన్ పేర్కొన్నారు.

దేశంలో వివిధ ప్రాంతాలను తిరిగి చూచినట్లయితే, పల్లెలువదలి నగరాలకు పోవటమే గాని, ఆ నగరాలనుంచి పల్లెలకు వెళ్లేది కనపడటంలేదనే విషయం బోధపడుతుంది. ఇటువంటివద్దలపై భారత్‌ను నిర్మించటం సాధ్యపడదు. మన ఆలోచనావైఖరి, ప్రవర్తన అన్నీ మార్చుకోవాలి. మారే పరిస్థితులకు అనుగుణంగా దేశ అవసరాలనుబట్టి మన నైఖరి మారాలి అని డాక్టర్ త్రిగుణసేన్ ఉద్బోధించారు.

ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్, హైదరాబాద్‌శాఖ కార్యదర్శి శ్రీ పి. వి. రావు వందన సమర్పణ చేశారు.

విదేశీపర్యటనకు నేడే మొరార్జీ పయనం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5: యూరప్, అమెరికాలలో పదిరోజుల సుదీర్ఘ పర్యటనకు రేపు ఉదయం యిక్కడనుంచి బయలుదేరి వెళుతున్న ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ భారత్‌కు, తాను సందర్శించే నున్న దేశాలకు మధ్యవర్తిగా ఆసక్తికరమైన విషయాలపై అంతర్జాతీయ వ్యవహారాలనుగురించి చర్చిస్తారని అభిజ్ఞవర్గాలవారు చెప్పారు. శ్రీ దేశాయ్ పర్యటన భారత్‌కు సహాయం సంపాదించడానికి మాత్రమే ఉద్దేశించినది కాదని వారన్నారు.

కొన్ని వార్తలలో నెలకొన్న అపోహలను తొలగించేదుకుగాను, భారత్‌లో ప్రస్తుత ఆర్థిక పరిస్థితి స్థూల స్వరూపాన్నిగురించి భారత సహాయ సంస్థ సభ్య దేశాలకు శ్రీ మొరార్జీ వివరిస్తారు.

ఆయన బ్రిటన్, అమెరికా, పశ్చిమజర్మని, స్విట్జర్లాండ్, ఇటలీ, ఫ్రాన్సులలోని ప్రభుత్వాలకు అతిథిగా వుంటారు.

బ్రిటన్‌లో అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ ప్రపంచ బ్యాంకు వార్షిక సమావేశాలకు హాజరవుతారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి పోమా యిచ్చబడిన 90 కోట్ల డాలర్ల ప్రాజెక్టుతర సహాయం భారత్‌కు సంతృప్తికరంగా అందడానికి ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు ఉద్నులోను, భారత సహాయ దేశాల సాయకులలోను శ్రీదేశాయ్ జరిపే చర్చలు అధికంగా తొడ్పడ గలవని భావించబడుతున్నది.

కేంద్రోద్యోగుల కరవుభత్యం

మొరార్జీ పరిష్కారానికి కేంద్రమంత్రివర్గంఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5: కేంద్ర ప్రభుత్వోద్యోగులకు అదనపు కరవుభత్యం విషయంలో ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ ఉద్యోగులతో కుదుర్చుకున్న పరిష్కారంలోని షరతులను కేంద్రమంత్రివర్గం నేడు ఆమోదించింది.

ఈ నిర్ణయాన్ని అమలులోనికి తెచ్చే అధికార ఉత్తర్వులు త్వరలోనే జారీ అవుతాయి.

"మనవనుకు కేశములే సౌందర్యము"

బహోల ఆర్నికేటెడ్ ఆయిల్

BAHOLA

బహోల ఫార్మస్యూటికల్స్ కంపెనీ, కంబోడియా



అతని ఉన్నత విద్య ఒక సమస్యగా పరిణమించిందా?

అవునని మేము సూచించి చెబుతున్నాము. లేకపోతే ఒకరిలో ఒకరు పోటీపడుతున్న ఈనాటి ప్రపంచంలో అతనికి స్థానమేది? ఆ విషయం 'సెంట్రల్' తో సంప్రదించండి. రేపటి అవసరాలను ఎదుర్కొనడానికి వారివద్ద సేవింగ్ స్కీములు కలవు.

ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు : మహాత్మాగాంధీ రోడ్డు, ఫోర్టు, బొంబాయి—1.

వి. సి. పటేల్, జనరల్ మేనేజరు.

విజయవాడ బ్రాంచి: గోగినేని బిల్డింగ్సు, రాజా రంగయ్యప్పారావు వీధి, విజయవాడ-1.

సి. వి. శర్మ, చీఫ్ ఏజెంటు.

GEMINI

తక్కువ ఖర్చులో ఉత్తమమైన దీపకాంతికి ఫిలిప్స్ TL ఫ్లూరసెంట్ ల్యాంపులను అమర్చండి

PHILIPS

ఫ్లూరసెంటు ల్యాంపులు చాలా కాలం మన్నటానికి అత్యధికంగా దీపకాంతి నివ్వటానికి దీపాలు

మాడిపోకుండా ఫిలిప్స్ పాలిష్టర్ బల్బాష్టులను వాడండి



అనుమతింపబడిన ఫిలిప్స్ లైట్ డీలర్లు

మునగా శింగరయ్యశ్రేష్ఠి సన్స్, 17/75 Y. V. స్ట్రీటు, కడప.

శాయినాథన్ & కో, ట్రంక్ రోడ్డు, నెల్లూరు.

విజయ & కో, మెయిన్ రోడ్డు, గుంటూరు.

ఎలెక్ట్రికల్ ఎంపోరియమ్, రాష్ట్రపతి రోడ్డు, తణుకు.

వాసవి జనరల్ స్టోర్స్, తిమ్మసముద్ర, గుంటూరు.

ఎసోసియేటెడ్ కమర్షియల్ కార్పొరేషన్, 28-2-527, సూర్యబాగ్, విశాఖపట్టణము-4.

మధు రేడియో హౌస్, పిలీ మార్కెట్టు, మెయిన్ రోడ్డు, కాకినాడ.

మోడలన్ ఆలో స్టోర్స్, కాన్వెంటు స్ట్రీటు, విజయవాడ.

మర్గా స్టోర్స్, 18/59, తన్నీరు బజార్, కర్నూలు.

రాడ్‌కమల్ ఏజన్సీస్, మెయిన్ రోడ్, విజయవాడ-2.

PH-3839



ప్రతిలో ప్రత్యేకతలు

సాఫ్టీస్‌లు

షర్టింగులు: డ్రైస్, కోటి, షర్ట్, పైజామా

ధోతీలు: ప్లాటెనం, రాయల్‌స్టైలర్

పెర్సిలైట్ లాన్: 5531

సూటింగులు: గాబర్డీన్

ప్రింటులు: ప్రింటెడ్ లాన్‌లు, వాయిల్స్, పాప్లిన్‌లు

సేపిన రంగుల జూబాలు:

2x2 లినో పరిశుభ్ర జూబాలలో పాప్లిన్ వాయిల్లు

Arvind Quality

SANFORIZED

TEBILIZED* and TEBILIZED Double Tested

*REGISTERED USERS

అరవింద్ మిల్స్ లిమిటెడ్

అహమ్మదాబాద్

సోలు సెల్లింగ్ ఏజెంట్లు:

మెసర్స్ అతిత్ భాయి జయంతిలాల్ సోమాభాయి పటేల్ & కం., ఎస్. నోడెన్ స్ట్రీట్, మద్రాసు

సెలవు

సెప్టెంబరు 7 వ తేదీ వినాయక చతుర్థి సందర్భంగా మా కార్యాలయానికి సెలవు 8 వ తేదీగల పత్రిక వెలువడదు.

మేనేజర్,
ఆంధ్రపత్రిక.

గంటల పంచాంగం

శ్రీప్లవనామ సం. భాద్రపద శు : తదియ
1967 సం. సెప్టెంబరు 7, గురువారం
వారు : తదియ : ఉ. 7.34 చవితి : రా. 4.32, చిత్త ఉ. 12.21 వర్జ్యం : ఉ. 9.52 మొదలు 11.19 వరకు.

1967 సం. సెప్టెంబరు 8 శుక్రవారం శుక్ర : సంచమి : రా. 1.47. స్వాతి : రా. 10.19, శేష వర్జ్యం : ఉ. 6.57 వరకు. వర్జ్యం : 3.32 మొదలు 5.1 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
సరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మ పథముంకెల్లన్
(మహాభారతము)

శ్రీప్లవనామ సం. భాద్రపద శు : తదియ
గురువారం

చాగ్లా రాజీనామా

భారత ప్రభుత్వం భాషా విభాగాంపై మంత్రి మండలిలో అభిప్రాయభేదాలు వచ్చి విద్యా శాఖామంత్రి శ్రీ చాగ్లా తమ అసంతృప్తికి, రాజీనామా చేశారు. కేంద్ర ప్రభుత్వం ధైర్యంతోను, గాంభీర్యంతోను కూడిన పని. [illegible] విషయంలో ప్రభుత్వం [illegible] కొన్న విధానం ఎంత [illegible] ప్రధానమంత్రికి వ్రాసిన లేఖలో చాలా చక్కగా వివరించారు. ఇప్పటి విధానాన్ని అనుసరిస్తే దేశంలో ఏర్పడగల పరిస్థితులు ఎట్లా ఉంటాయోగూడా ఆయన బాగా ఊహించారు. ప్రధానమంత్రి శ్రీ చాగ్లాకు సమాధానంగా వ్రాసిన లేఖలో అన్నీ మాట్లాడామని ఉన్నదే కాని, ఏమీ మాట్లాడింది లేదు. ఆమె అభిప్రాయాలు ఏమో తెలిసినవే. ప్రాంతీయ భాషలు, హిందీ దేశాన్ని ఉద్ధరించగలవని ఆమె భావిస్తున్నారు. ఇతర రాజకీయ వేత్తలు గూడా కొందరు అలానే భావిస్తున్నారు. ఇందుమూలంగా భాష రాజకీయ విషయం అయిపోతుందన్న ఒక్క యదార్థం తప్ప మరి ఇంకో విషయం అచ్చట చెప్పడానికి కనిపించడం లేదు. శ్రీ చాగ్లా 'అట్లా' అని చెప్పకపోయినా, ఆయన ఉత్తరంలో ఉన్న విషయం దాదాపుగా ఇదే.

ఇంగ్లీషును "లింక్" భాష స్థాయినుంచి క్రమంగా తొలగించాలని శ్రీ చాగ్లా అంటున్నా, దానిని పూర్తిగా దేశంనుంచి బహిష్కరించాలని ఆయన అనకపోవడం గమనార్హం. ప్రభుత్వం ప్రవచిస్తున్న భాషా విధానం ప్రకారం అయితే, ఆ ఇంగ్లీషుకు లైబ్రరీ భాషా ప్రతిపత్తి మాత్రం మిగిలి ఉంటుంది. అంతేకుమించి ఇంగ్లీషుకు ప్రాబల్యం ఉండదు. మరి ఇంగ్లీషు లేక పనులు జరిగే ఎత్తు ఈ దేశంలో ఇప్పటిప్పట్లో రావడం అంటే, అది దాదాపుగా అసాధ్యమైన విషయం. ఇందుకు కారణాలేమోకూడా శ్రీ చాగ్లా వివరించారు. అసలు ఈ భాషావిధాన పథకం అసలు అమలు జరగడం ఆచరణ దుస్సాధ్యంగా ఉంది. 2 కేంద్ర రాష్ట్ర సంబంధాలలో ఇది వైరుధ్యాలను తెచ్చిపెడుతుంది. 3 దేశంలో ఐకమత్యాన్ని దెబ్బ తీస్తుంది. (4) విద్యారంగంలో అస్వస్థతను తేస్తుంది.

దేశం, విద్యావేత్తలు, ఎబుత్వం వారి ఈ విధానాన్ని బలపరుస్తున్నారని కొందరు వాదిస్తున్నారు. మరికొందరు ఇంగ్లీషు నుంచి ప్రాంతీయ భాషలకు మార్పు క్రమంగానే జరుగుతుందంటున్నారు. ఈ రెండు రకాల మాటలకు అర్థం కనుపించదు. ప్రాంతీయ భాషలలోనికి మార్పునకు ఐదు సంవత్సరాలు, పది సంవత్సరాలు గడువు పెట్టారు. ఈ ఐదు, పది సంవత్సరాలు పాఠ్య గ్రంథాలు మొదలైన వానిని తర్జుమాలు చెయ్యడానికి చాలదు. మరి ఈ పది సంవత్సరాలలో ప్రపంచంలో వైజ్ఞానిక, సాంకేతిక రంగాలలో ఎన్ని మార్పులైనా సంభవించవచ్చు. అప్పుడు మన దేశం పట్టి "తర్జుమా" దేశంగా మాత్రమే మిగిలి, తక్కిన అన్నింటా వెనుకబడి ఉంటుంది. ఇప్పుడు ఇంగ్లీషుతో ఇంతటి సంబంధం ఉన్నప్పుడే ఇట్లా ఉండగా, దానికి నీళ్లు వదలడం అంటూ జరిపిన మార్పాడు నుంచి, ఆ వైభోగం సంగతి ఇక చెప్పనే అక్కరలేదు.

ఇక విద్యావేత్తలంతా ప్రభుత్వ విధానాన్ని - లేదా ప్రాంతీయ భాషలలోనికి మార్పును - ఆమోదిస్తున్నారు అన్నదానికి సమాధానంగా శ్రీ గజేంద్ర గడ్కర్ అంటున్న ఈ మాటలను ఉదహరిస్తే చాలు సరిపోతుంది. "భాషకు సంబంధించిన ముఖ్యమైన సమస్యలను హైకోర్టులలోగాని, సుప్రీం కోర్టులలోగాని, విశ్వవిద్యాలయాలలో బోధనాభాషను గురించి లాయర్లతో, న్యాయమూర్తులతో, విద్యావేత్తలతో చర్చించవలసిన అవసరాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించలేదంటే దుఃఖమూ వస్తుంది. నిరాశ కలుగుతుంది" అని ఆయన అన్నారు.

ఈ సందర్భంలో శ్రీ గజేంద్ర గడ్కర్ పేర్కొన్న ఇంకో విషయాన్ని కూడా ఇచ్చట భాషల వ్యూహంలో పడిపోతున్న వారు గమనించవలసి ఉంది. దేశం ఇప్పుడు అతి క్లిష్టమైన, కష్టమైన పరిస్థితిలో సదిపోయి ఉందని, ఆర్థిక సమస్యలు మహా భయంకరంగా ఉన్నాయని, ప్రజా జీవితంలో కొన్ని కొన్ని లక్షణాలు ఆందోళన కలిగిస్తున్నవిగా ఉన్నవని, అటువంటి పరిస్థితిలో - ఇప్పటికి తాళి - అనంతరం చూచుకోగల విషయాలను గూడా ఇప్పుడే నెత్తి మీదకు తెచ్చుకొని, ఆ పరిస్థితులు మరి విషమం చెయ్యడం దేనికి? అని శ్రీ గడ్కర్ ప్రశ్నిస్తున్నారు.

అసలు ఇటువంటి విషయాలలో తొందరపడి వ్యవహరించకూడదు. ఇప్పుడు శ్రీ చాగ్లా ఉత్తరాన్ని బట్టి ఏమి; శ్రీ గడ్కర్ వంటి మేధావుల మాటలవల్ల నేను ఈ భాషా వ్యవహారంపై తీసిన తీర్పు సరిగ్గా లేదని విదితం అవుతున్నది. ఈ విషయాన్ని శ్రీ గడ్కర్ భంగ్యంతరంలో విశదంగా పేర్కొని ఉన్నారు.

ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం నుంచి శ్రీ చాగ్లా రాజీనామా ఒక హెచ్చరికవంటిది. ఈ భాషా విధానం వ్యవహార నిర్ణయాలు అన్ని విషయాలు అందరితో సమగ్రంగా చర్చించి, ఆలోచించి కాక, అధికార స్థాయిలో నిపుణుల స్థాయిలో జరిగిన ఆలోచనలతో జరిగిపోతున్నాయి అది తొందరపాటుకు లక్షణం. ఉదాహరణం ప్రభుత్వం ఇప్పుడు కొంచెంఆగి ఆలోచించుకోవలసి ఉంది. దేశంలో అందరి అంగీకారంతో జరగవలసిన పనులను అధికార ముద్రతో అమలుజరుపచూడటం ప్రజాస్వామ్యమూ కాదు; ధర్మమూ కాదు. పైగా ప్రమాద భూయిష్టము, దేశ శ్రేయస్సుకు భంగకరము. శ్రీ చాగ్లా తమ రాజీనామాతో ఈ అన్ని విషయాలను, దేశం ముందు ఉంచి గలిగారు. అందుకు అయన్ను అభినందించవలసి ఉంది.

వినాయక చవితి: విగ్రహాల నిర్మాణం

వినాయకుని పూజ వేల సంవత్సరాలుగా భారత దేశంలో పుట్టుక నిదర్శనాలున్నాయి. ఒక దశాబ్దం క్రింద అఫ్గనిస్థాన్‌లో ప్రాచ్య కాలు సాగించిన టి. ఎన్. రామచంద్రన్ కొన్ని వినాయక విగ్రహాలను కనుగొన్నారు. అవి క్రీస్తు శకం మొదటి శతాబ్దానికివెంతేసవని నిర్ణయించారు. గాంధార శతిలో గణపతి విగ్రహం ప్రసక్తి పెక్కు చోట్ల వుంది.

విదేశాలలో చైనా జపానులలోను వినాయకుని పూజ వుండేదని, ఇగోర్ కాస్త్రజ్ఞులు వినాయకుని రూపాన్ని పోలిన ఆతని వాహనమైన ఎలుకవంటి నక్షత్ర సమూహాన్ని ఏనాడో గుర్తించారట నక్షత్ర మండలంలోని స్వరూపాలకు తమ ఇష్ట దేవతలతో పోల్చే సంప్రదాయం భారత్, చైనా జపాన్ లలోనేగాక, ఈజిప్టు వంటి మధ్య ప్రాచ్య దేశాలలోను అనాదిగా వుంది.

డక్కిణాదిన స్కందుడ పూజకే ఎక్కువ ప్రాధాన్యత వుండేదట. కాని పల్లవులు వాతాపిని (వాతాపిని) జయించిన తర్వాత వినాయక పూజ దక్షిణాదిన ప్రచారానికి వచ్చిందంటారు.

ప్రస్తుతం విశేషంగా వినాయకునికి పూజలు జరిగే ప్రాంతం మహారాష్ట్రం, తమిళనాడు అనే అనాలి. లోకమాన్య బాల గంగాధర తిలకు గణపతి నవరాత్రోత్సవాలను బ్రిటిష్ సామ్రాజ్యవాదులను ఎదిర్చిన ఐరిష్ విప్లవవాదులు వ్యాయామ సంఘాలను, గీతకు భాషా పునరుద్ధరణను అభివృద్ధి పరిచిన దారిలోనే పెద్ద ఎత్తున జాతీయోత్సవంగా అభివృద్ధి చేశారు.

గణపతి విగ్రహాల నిర్మాణం ఒక ప్రత్యేక కళ. ప్రత్యేక కుటీర పరిశ్రమ అనవచ్చు. తెలుగు నాట వినాయకుని వినాయక చవితి నాడు ఎప్పటికప్పుడు, బంకమట్టితో అచ్చులు పోసి తయారు చేసిన విగ్రహాలను తీసు కొని వెళ్లి పూజించడం అలవాట్లు. అనుకూలంగా వుంటుందనే ఉద్దేశంతో ఈ పద్ధతిలను సరించబడినట్లు చెబుతారు. ఈ బంకమట్టి వినాయకునికి, కళ్లకు గురిగింజలు పెట్టడం ఏక దంతానికి బంపపు ముక్క అతికించడం అలవాటు. బందరులోను, చెరుగూ మరికొన్ని చోట్ల వినాయక విగ్రహాలు తయారు చేసి రంగులు వేయడం అలవాటులో వున్నప్పటికీ మహారాష్ట్రంలో ఇది కుటీర పరిశ్రమగా అభివృద్ధి చెందినంతగా మరే రాష్ట్రంలోను వ్యాప్తంగాతేదేమో! ఈ విషయమై శ్రీ శిక్షప్రపంచార్ అనేరచయిత 'లోకూచ్చా'లో వ్రాసిన విషయాలు ఉదహరించడం న్యాయమనుకుంటాను. గణపతి పుత్సవం మహారాష్ట్రంలో మన సంక్రాంతి వంటిది. 40 సంవత్సరాల క్రితం ముగ్గేకర్ మొదలయిన కళాకారులు గణపతి విగ్రహాల రచనలో ప్రత్యేకత సంపాదించారట.

ప్రస్తుతం కొలాబా జిల్లాలోని పేన్ అనే తాలూకా ముఖ్య పట్టణంలో రకరకాల వినాయక విగ్రహాలు తయారు చేస్తారు ఈ పేన్ పట్టణం బొంబాయి నగరానికి ఆగ్నేయంగా 65 మైళ్ల దూరంలో ఉంది. ఈ పట్టణం పాపిట్ యుద్ధంలో మరణించిన పీష్వా సదాశివరావు సతీమణి శ్రీమతి పార్వతీబాయి జన్మస్థలం కూడా. ఈ పట్టణంలో రాతి గణపతి విగ్రహాలు గూడా తయారు చేసే సుప్రసిద్ధ శిల్పులున్నారు. పూనానగరంలోని పీష్వాల భవనం "షనీవార్ వాడా" మహాద్వారాలలోని వినాయక విగ్రహాలు తీసినవారు ఈ పట్టణ శిల్పులేనట. ఇప్పుడు బంకమట్టి, రంపపుపొట్టు కలిపి విగ్రహాలు తయారు చేస్తారు. ఇటీవల ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తోను తయారు చేస్తున్నారు. ఇవి దేశంలోను, విదేశాలలోను బాగా అమ్ముడు పోతున్నాయి. రాష్ట్ర చేతివృత్తుల శాఖ, అఖిల భారత చేతివృత్తుల సంస్థ వీటిని విదేశాలకు ఎగుమతి చేస్తున్నవి.

విగ్రహం చేసే పద్ధతి

గణపతి విగ్రహాలకు అవసరమైన బంకమట్టిని నదీ గర్భాల నుంచో, కాలువల గర్భాల నుంచో తీసుకుంటారు. కాని పేన్, బొంబాయి, ఇతర ప్రాంతాల వారేమో భావనగర్ బంకమట్టిని ఎక్కువగా ఇష్టపడుతారు. దీనిని కచ్, సౌరాష్ట్రాల నుంచి పడువలో దిగుమతి చేసుకునేవారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌ను లోగడ సౌరాష్ట్ర, కరాచీ, ఆబిసీనియా, ఆఫ్ఘనిస్థాన్, ఇటలీ నుంచి దిగుమతి చేసుకునేవారు. కాని, ప్రస్తుతం సౌరాష్ట్ర, కచ్, బికనీర్, రాజస్థాన్‌లోని తక్కిన పట్టణాల నుంచి దిగుమతి చేసికొంటున్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ మామూలు బంకమట్టికంటే చాల పెరుగు గనుక మామూలు బంకమట్టిలాగ పిలిపోవడం, కుంగిపోవడం, మడుచుకుని పోవడం మొదలయినవి లోపాలు లేవుగనుక చాలా ప్రచారం పొందింది. చేతులు, తొండం, కళ్లు మొదలయినవి గట్టిగా ఉండడానికి వెదురు పుల్లలతో గాని, ఇనుప కమ్మీలు, తీగలతో గాని చట్రం తయారుచేసి, పోతపోస్తారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ పోతను రబ్బరుమూసలో పోస్తారు.

పేన్ నగరంలో వినాయక విగ్రహాలు ఎత్తు ఆరు అంగుళాలు మొదలు 4 అడుగుల వరకు ఉంటుంది. ఈ విగ్రహాలను ప్రాచీన సంప్రదాయం ప్రకారం చేస్తారు. చాలా చౌక కూడా. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసే విగ్రహాలు మూడు రూపాయలు మొదలు రు. 11—25 వరకు అమ్ముతారు. ఇంకా గాంధి, బుద్ధ, సాయిబాబా విగ్రహాలు గూడా తయారు చేస్తారు.

బొంబాయి నగరంలో వినాయకోత్సవం చాల గొప్పగా జరుగుతుంది. విసర్జనోత్సవం పూర్తిగింపులో లక్షల జనం పాల్గొంటారు.

పూనాలో జరిగే గణపతి పుత్సవాలలో హోలీ పండుగలో లాగ గులాల్, బుక్కా వసంతం చల్లుకోవం విశేషం.

—తి. రా.

** దినఫలం **

నూతన వ్యవహారాలకు: సెప్టెంబరు 7 గురువారం ఉదయం గం. 7.34 వరకు తిథి మంచిది. తరువాత మంచిది కాదు. నక్షత్రం మంచిది. 8 శుక్రవారం మంచిది.

ప్రయాణాలకు: సెప్టెంబరు 7 గురువారం ఉదయం గం. 7.34 వరకు తిథి మంచిది తరువాత మంచిది కాదు. నక్షత్రం మంచిది కాదు. (వరయోగం మంచిది కాదు) 8 శుక్రవారం తిథి మంచిది నక్షత్రం సామాన్యం. (గదాయోగం మంచిది కాదు)
(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను.

జన్మదినఫలం: సెప్టెంబరు 7— ఈ సంవత్సరం ప్రారంభంలో అన్ని వ్యవహారాల్లోను చికాకులు ఏర్పడి తరువాత సర్దు కొంటాయి. వృత్తిలో కొత్తవారితో పోటీ ఏర్పడుతుంది. వ్యాపారంలో కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని నమ్మించి మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. సంవత్సరం మధ్యలో సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించవచ్చు. ఆర్థిక వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.

నూతన వ్యవహారాలకు : సెప్టెంబరు శుక్రవారం— మంచిది. 9 శనివారం— తిథి మంచిదికాదు. రాత్రి గం. 8—33 వరకు నక్షత్రం మంచిదికాదు. తరువాత మంచి

ప్రయాణాలకు : సెప్టెంబరు 8 శుక్రవారం— తిథి మంచిది. నక్షత్రం సామాన్య (గదాయోగం మంచిదికాదు) 9 శనివారం తిథి మంచిదికాదు. రాత్రి గం. 8—33 వరకు నక్షత్రం మంచిదికాదు. (శుభయోగం మంచిది) తరువాత మంచిది (అమృతయోగం మంచిది).

(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను)

జన్మదినఫలం : సెప్టెంబరు 8—ఈ సంవత్సరంలోను విశేషమైన ఫలితాన్ని ఆశించడానికి అవకాశంలేదు. వృత్తిలో మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాల్లో విభేదాభిప్రాయాలు రావచ్చును. మీరు యిది వరకు జరిపిన వ్యవహారాలవల్ల యిప్పుడు ఆర్థికంగా ఇబ్బంది పడుతుంది. ఉద్యోగంలో గూర్పులకోసం ప్రయత్నం చేయడానికి యిది సమయంకాదు.

7 9 67 గురువారం

శక సం. 1889 భాద్రపద మాసం 16

మేషం

ప్రయత్నించిన పనులకు ఆటంకాలు రావడం, అనుకోని వ్యవహారాలు నెరవేరడం వంటి సంఘటనలు జరుగుతాయి. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరుగుతుంది. కుటుంబ సంతోషం లభిస్తుంది. భరణి నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

వృషభం

భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు లాభించగలవు. రావలసిన డబ్బు మీద ఆధారపడి యితరులకు వాగ్దానాలు చేయడం తగదు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. మృగశిర నక్షత్ర జాతకులకు మాత్రం అనుకూలంగా ఉండదు.

మిథునం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు శ్రమ మీద నెరవేరతాయి. మీకు మనుష్యులు ఉపయోగించగల సంభాషణలను జరిపగలరు. బంధువుల వ్యవహారాల్లో మీ కృషి ఫలిస్తుంది. దైవకార్యాలు నెరవేరతాయి. పునర్వసూ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

కర్కాటకం

మీ చుంత పనులు సమర్పుగా నెరవేరినా యితరుల నిమిత్తం శ్రమ పొందవలసి వస్తుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. [illegible] కుటుంబ కార్యక్రమాలకు [illegible] వస్తాయి. పుష్యమీ నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

సింహం

వ్యాపారవిస్తరణ ప్రయత్నాలు అనుకూలముగా ఉంటాయి. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. బంధుమిత్రులను కలుసుకొంటారు. పుబ్బా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగుంటుంది.

కన్య

ఇప్పుడు మీరు జరిపే వ్యవహారాలవల్ల మిత్రులందు చాలా ఉపయోగం ఉంటుంది. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభించగలదు. చిత్తా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

తుల

ఈ దినం ఉదయం కూడా బాగా ఉండదు కాని సాయంత్రానికి అనుకూల పరిస్థితి ఏర్పడుతుంది. అధికవ్యయం జరగడం వలన ఆర్థికంగా ఇబ్బంది వస్తుంది. కుటుంబ కార్యాలు చేస్తారు. విశాఖ నక్షత్ర జాతకులు మాత్రం కొంచెం బాగాఉంటుంది.

వృశ్చికం

పూర్తిగా నెరవేరేవరకు యే వ్యవహారాన్నీ నమ్మడానికి అవకాశం లేదు. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్పుకొంటారు. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు ఏర్పడతాయి. మూరాధా నక్షత్రజాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

ధనుస్సు

మీ ఆలోచనలు మీకే కాకుండా మీ మిత్రులకు కూడా లాభదాయకంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. మూలా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మకరం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. ధనిష్ఠా నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

కుంభం

కొన్ని వ్యవహారాల్లో మీరు అనవసరమైన శ్రమకు గురికాగలరు. ప్రయాణాలు వాయిదా పడతాయి. సాటివారితో పాటు పట్టింపులు తగవు. అధిక వ్యయం జరుగుతుంది. పూర్వాభాద్రా నక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగా ఉంటుంది.

మీనం

మీరు చేయవలసిన ముఖ్యమైన పనులు ఉదయం పూర్తి చేయడం మంచిది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. కుటుంబ వ్యవహారాల్లో స్వల్ప బేధాభిప్రాయాలు వస్తాయి. ఉత్తరాభాద్రా నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా [illegible] అవసరం.

8 9 67 శుక్రవారం

శక సం 1889 భాద్రపద మాసం 17

మేషం

ఫలితం మాట ఎలాగ ఉన్నా, ప్రయత్నించిన ప్రతిపని సులువుగా నెరవేరుతుంది. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. అశ్విని నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

వృషభం

వృత్తిలో సాటివారితో పోటీ పెరుగుతుంది. వ్యాపారంలో ప్రయాణ అధికంగా ఉంటుంది. అడంబరంకోసం వ్యయంచేస్తారు. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరుగుతుంది. రోహిణి నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మిథునం

వ్యాపారంలో మీరు యిది వరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. సూతన వ్యవహారాలు లాభదాయకంగా ఉంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. విలాస వస్తువులు కొంటారు. ఆర్ద్రానక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

కర్కాటకం

సామాన్యమైన పనులకు కూడా ఎంతో ప్రయత్నం చేయవలసి వస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. స్థిరాస్తి [illegible] గా ఉంటాయి. ఆశ్లేష [illegible] త్తగా వ్యవహరించడం [illegible] వారం. మీరు పోటీని ఎదుర్కొని అనుకూలతను సాధించగలరు. సాహసముతో కూడిన వ్యవహారాలు కొంత వరకు లాభించగలవు. శుభ కార్యాల విషయంలో అనుకూల వార్తలను వింటారు. మఘా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

కన్య

వృత్తిలో ప్రయోజనం గల వ్యక్తులను కల్పుకొంటారు. సమయానికి ఏదో ఒకవిధంగా డబ్బు చేతికి వస్తుంది. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. బంధుమిత్రులను కల్పుకొంటారు. ఉత్తర నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

తుల

ఇదివరకు మీ కార్యక్రమాల్లో ఏర్పడిన అవరోధాలు తొలగిపోతాయి. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. స్వాతీనక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృశ్చికం

ఇంత వరకు అనుకూలంగా ఉన్న వ్యవహారాల్లోనే కొత్త సమస్యలు తలఎత్త గలవు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం. అధిక వ్యయం జరుగుతుంది. జ్యేష్ఠా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

ధనుస్సు

వ్యాపారంలో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి. పూర్వాషాఢా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మకరం

వ్యాపారంలో ప్రయోజనం గల వ్యక్తులను కల్పుకొంటారు. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు. బంధువులకు సహాయం చేస్తారు. దైవకార్యాలు నెరవేరతాయి. ఉత్తరాషాఢ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

కుంభం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. సమయానికి ఏదో ఒకవిధంగా డబ్బు చేతికి రాగలదు. అనుకూల వార్తలను వింటారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. శతభిషా నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

మీనం

అన్ని వ్యవహారాల్లోను అనుకోని చికాకులు ఏర్పడతాయి. ఉద్యోగంలో మెప్పుకు రాని కార్యభారాన్ని వహించవలసి వస్తుంది. ఆరోగ్యం బాగా ఉండదు. ఆందోళన కలుగుతుంది. రేవతి నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మనోజ్

విద్యా విధానాలు తారుమారు: చాగ్లా

(వ పేజీ తరువాయి)

తొలగించవచ్చునని శ్రీ చాగ్లా పేర్కొన్నారు.

నిన్న బొంబాయిలో భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. బి. గజేంద్ర గడ్కర్ చేసిన ప్రకటనలో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని, హైకోర్టు వ్యవహారాలలో వినియోగించే భాష విషయంలో ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ తెలిపిన అభిప్రాయాలతో శ్రీ గజేంద్రగడ్కర్ ఏకీభవించలేదని ఆయన చెప్పారు.

హైకోర్టులోను, సుప్రీం కోర్టులోను భిన్న భాషలు వినియోగించడం ప్రారంభిస్తే న్యాయశాస్త్ర రంగంలో ఏకత్వం పూర్తిగా ధ్వంసమై పోగలదని శ్రీ చాగ్లా హెచ్చరించారు.

తాను చాలా సంవత్సరాల పాటు బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేశానని, ఇతర హైకోర్టులు ఇచ్చిన తీర్పులను తాను ఉదహరణలుగా ప్రస్తావిస్తూ ఉండే వాడినని, అన్ని తీర్పులు ఒకే భాషలో ఉండేవి కాబట్టి తాను ఆ విధంగా చేయుగలిగానని ఆయన తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ చట్టాలను, హిందీలోకి, ప్రాంతీయ భాషలలోకి అనువదించడానికి శ్రీ మొరార్జీ నిర్ణయించిన అయిదేళ్ల వ్యవధిని ప్రస్తావించి, శాసనాలను కేవలం అనువదించడం వల్ల కలిగే ప్రయోజనం సేమిటని శ్రీ చాగ్లా అన్నారు.

శాసనాలను ఆధారం చేసుకుని మాత్రమే న్యాయవాది తన వృత్తి సాగించలేడని, న్యాయమూర్తి తీర్పులు ఇవ్వలేడని, వేలాది 'లిఖిత చెప్పు' గ్రంథాలు ఉన్నవని అన్నారు.

"ఈ శాసనాలు, గ్రంథాలు అన్నింటిని కూడా అయిదు లేదా పదేళ్ల కాలంలో అనువదించవచ్చునని శ్రీ మొరార్జీ భావిస్తున్నారా?" అని ఆయన ప్రశ్నించారు.

నాగార్జునసాగర్ కు నిధులు: రాష్ట్రపతి ఆశాభావం

నాగార్జునసాగర్, సెప్టెంబర్ 6:

అత్యుత్తమ నిర్మాణమని దగిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి పూర్తిగా ఫలితాలు పొందటానికి ఆ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన నిధులు సమకూర్చబడగలవనే ఆశాభావాన్ని రాష్ట్రపతి డా. జకీర్ హుస్సేన్ నేడు వ్యక్తం చేశారు.

నాగార్జునసాగర్ సందర్శించిన తరువాత, విజయ విహార్‌లో విజిటర్స్ గ్రంథంలో రాష్ట్రపతి తమ భావాలను వ్రాస్తూ పై విధంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

లక్ష ఎకరాలను సాగు చేయగల ఎడమ కాల్వను రాష్ట్రపతి నేడు సందర్శించారు. ఈ కాలువకు పోయిన నెల ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రారంభోత్సవం చేశారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వాహకుడు శ్రీ బి. ఎ. నరసింహారావు నాగార్జునసాగర్ ప్రాజెక్టు విశిష్టతను గురించి రాష్ట్రపతికి వివరించారు.

ఈ ప్రాజెక్టుకు మొదట 91 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేశారని, అయితే అది యిప్పుడు 165 కోట్లకు పెరిగిందనీ పేర్కొన్నారు. అయినప్పటికీ భారతదేశంలోని నీటిపారుదల ప్రాజెక్టులలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు అత్యంత చౌకగా నిర్మించబడుతున్నట్లు భావించవచ్చు. ఈ ప్రాజెక్టు క్రింద సాగుకయ్యే భూమికి నీటి పారుదల ఖర్చువలా తక్కువగా ఉంటుందని శ్రీ నరసింహారావు పేర్కొన్నారు.

ఎడమకాల్వలో యిప్పుడు ప్రవహించే నీరు, అసు ప్రవహించవలసిన దానిలో ఎనిమిదవ వంతు మాత్రమే. ఆయకట్టులోని 3 లక్షల ఎకరాలు పర్యే చేయుటం పూర్తి అయిందని రాష్ట్రపతికి శ్రీ నరసింహారావు వివరించారు.

విజిటర్స్ గ్రంథంలో తమ అభిప్రాయాలను రాష్ట్రపతి వ్రాస్తూ యీ ప్రాజెక్టును సందర్శించడంలో తాము మహదానందం పొందామని పేర్కొన్నారు. శ్రీ బహదూర్‌లాల్ నెహ్రూ చెప్పినట్లు యిది ఆధునిక భారత దేశంలో యాత్రా స్థలం. ఈ ప్రాజెక్టు అత్యంత దూరదృష్టితో ప్రారంభించబడి, అత్యద్భుతంగా నిర్మించబడుతున్నదని అనిఆయన తమ అభిప్రాయాలను వ్రాశారు.

మొరార్జీ లండన్ ప్రయాణం

(1 వ పేజీ తరువాయి)

దుత్య ప్రతినిధులు ఉన్నారు.

శ్రీ మొరార్జీదేశాయ్ బ్రెజిల్ నుంచి స్వదేశానికి తిరిగివచ్చే సందర్భంలో ఫ్రాన్సు, పశ్చిమ జ

చాగ్లా రాజీనామా తొందరపాటు చర్య

వివిధ రాజకీయపక్షాల నాయకుల వ్యాఖ్య

పట్నా, సెప్టెంబరు 6 :

శ్రీ ఎమ్.సి. చాగ్లా కేంద్ర మంత్రివర్గం నుంచి వైదొలగడం దురదృష్టకరమని, విచారకరమని, తొందరపాటు చర్య అని వివిధపక్షాల నాయకులు వ్యాఖ్యానించారు.

ఉన్నత విద్యాస్థాయిలో ప్రాంతీయ భాషలను బోధనా భాషలుగా ప్రవేశపెట్టే సమస్యపై శ్రీ చాగ్లా రాజీనామా చేయడం దురదృష్టకరమైన విషయమని, విపక్ష విద్యా మంత్రి శ్రీ కర్పూరీ ఠాకూర్ వ్యాఖ్యానించారు.

దేశం క్లిష్ట స్థితిలో ఉండగా, ఆయన నేతలు అవసరమైనప్పుడు ఉండగా శ్రీ చాగ్లా రాజీనామా చేయడం దురదృష్టకరమని రాష్ట్ర కాంగ్రెసు శాసనసభా పార్టీ నాయకుడు శ్రీ ఎం. సి. సిన్హా నిన్న ఇక్కడొక ప్రకటనలో విచారం వ్యక్తపరచారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్ లాల్ సుఖాడియా శ్రీ చాగ్లా రాజీనామాగురించి వ్యాఖ్యానించడానికి ఇష్టపడలేదు. శ్రీ చాగ్లా విద్యా మంత్రిగా ఉన్న కాలంలోనే యూనియన్ పబ్లిక్కు సర్వీసు కమిషన్ పరీక్షలలో ప్రాంతీయ భాషలు ప్రవేశ పెట్టబడినవని అన్ని రాష్ట్రాలు త్రిభాషా పథకాన్ని అతిక్రమించాలని, తగు సమయం వచ్చినప్పుడు ప్రాంతీయ భాషలను యూనివర్సిటీలలో బోధనా భాషలుగా ప్రవేశ పెట్టవచ్చునని చెప్పారు.

భారత్ సమైక్యత ప్రాదేశిక సమగ్రత తీవ్ర ప్రమాదంలో ఉన్న దశలో శ్రీ చాగ్లా రాజీనామా చేయడం దురదృష్టకరమని పార్లమెంటులో ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఎన్. సి. చటర్జీ వ్యాఖ్యానించారు.

హిందీ భాషేతర రాష్ట్రాల వారికి న్యాయమైన సౌకర్యాలు, శాస్త్రీయ ఇచ్చిన హామీలు అమలు జరుగగలవని తాను ఆశిస్తున్నానన్నారు. ఈ హామీల అమలులో ప్రధాన మంత్రిగాని, మంత్రివర్గం గాని పూనికలాట వైఖరి అవసరించవని కూడా తాను భావిస్తున్నానన్నారు.

కృపలాని విచారం

శ్రీ చాగ్లా రాజీనామా చేసినందుకు తాను ఎంతో విచారిస్తున్నానని ఆచార్య జె. బి. కృపలాని నిన్న ఇక్కడ అన్నారు. భాషా సమస్య ఈ క్లిష్ట సమయంలో ఆయన రాజీనామా చేయడం తొందరపాటు చర్య కాగలదని, భాషా సమస్యపై ఇంకా దృఢ నిర్ణయం గైకొనలేదనే తాను అభిప్రాయం పడుతున్నానన్నారు.

మధులిమయే

ప్రధాన మంత్రి ఇద్దరు మంత్రులను తొలగించాలని కోరుతున్నారని వేరే ఒకరు ఆరోపించినట్లు, మరొకరు చాగ్లా అని ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ మధులిమాయె అన్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విధానాలను నిష్పక్షపాతంగా అం.జ. తప్పక పాటించినట్లయితే మంత్రివర్గం నుంచి శ్రీ చాగ్లా గెంటివేయబడక తప్పదని, ఒకవేళ భాషా సమస్యపై ఆయన ప్రధానమంత్రితో ఏకీభవించకపోయినా, రాజీనామా వంటి తీవ్రచర్య తీసుకుని ఉండకపోవలసిందని ఆయన అన్నారు.

పులారెడ్డి ప్రకటన

హైదరాబాదు, సెప్టెంబరు 6 : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ ఎ. పుల్లారెడ్డి నిన్న ఇక్కడొక ప్రకటన చేస్తూ, యూనివర్సిటీ స్థాయిలో ప్రాంతీయ భాషలను బోధన భాషలుగా ప్రవేశ పెట్టడానికి, హిందీని సంధాన భాషగా అభివృద్ధి చేయడానికి మరికొంత కాలం పేచీ ఉండాలని సూచించారు. దేశ సమైక్యత, భద్రతను ముందు కాపాడటం అవసరమని, ప్రాంతీయ భాషలను బలవంతంగా యూనివర్సిటీ స్థాయిలో ప్రవేశ పెడితే దేశం అనేక రకాల చిక్కులకులోనై, దేశ సమైక్యం ప్రమాదంలో పడుతుందని ఆయన పేర్కొనారు.

ఎస్. ఎన్ ద్వివేది

తన రాజీనామాకు భాషా సమస్యను కారణంగా చూపించడం ద్వారా శ్రీ చాగ్లా దేశానికి ఎట్టి మేలు చేయలేదని పి. ఎస్. పి. నాయకుడు శ్రీ సురేంద్రనాథ్ ద్వివేది వ్యాఖ్యానించారు.

ఇంగ్లీషుకు, ప్రాంతీయ భాషలకు మధ్య వివాదం కలదన్న దురభిప్రాయంతో శ్రీ చాగ్లా ఉన్నట్లు, తాను అభిప్రాయపడుతున్నానని, సంధాన భాష ఏదైనప్పటికీ ప్రాంతీయ భాషలకు ప్రాధాన్యమిచ్చి అభివృద్ధి పరచవలసిందేనని అన్నారు.

యూనివర్సిటీ స్థాయిలో బోధనాభాషగా ఇంగ్లీషు స్థానంలో ప్రాంతీయ భాషలను ప్రవేశ పెడితే దేశంలో సమైక్యతకు హాని కలుగుతుందని శ్రీ చాగ్లా చేస్తున్నవాదంలో తాను ఏకీభవించడం లేదని బిహార్ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవిత్రమోహన్ ప్రధాన్ ప్రకటించారు.

—:o:—

అధ్యాపకులతో కామరాజ్ చర్చలు

మద్రాసు, సెప్టెంబరు 5 : కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేటి సాయంకాలం తన భవనంలో 50 మంది కళాశాలల అధ్యాపకులను, ఆచార్యులను కలుసుకున్నారు. భాషతో సమస్యతోపాటు దేశాన్ని ఎదుర్కొన్న వివిధ సమస్యలపై గంటసేపు సమాలోచనలు జరిగినట్లు తెలుస్తున్నది. (యు.ఎన్:ఐ.)

కాంఫరాల్

4 బక్కం ఫ్లాటెట్లు లేవు. 400 బక్కం సిమెంటు లేదు. లిమ్కా పుంజీలోనూ పనిచేయును.

అభిరుచిగల సమస్త నీళ్ల పరేదనములు, కలరాకు అమోఘముగా పనిచేయును.

కాంఫరాల్ లేబరేటరీ. పాలకొల్లు.

లాభదాయకం అధునాతనం అయిన చిన్నతరహా కుటీర పరిశ్రమ కొద్ది పెట్టుబడితో ప్రారంభించండి.

కొద్ది పెట్టుబడితో పూర్తి కాలికంగానైనా, సహాయ పరిశ్రమగానైనా లఘుపరిశ్రమ ప్రారంభించదలచుకున్నవారు 'అధునాతన కుటీర పరిశ్రమలు' అన్న తెలుగు గ్రంథాన్ని (రెండవ ముద్రణ) చదవాలి. లాభదాయకమైన లఘుపరిశ్రమలు, ముడిపదార్థాలు దొరుకుచోట్లు, యంత్రాలను వాయిదాల పద్ధతిని తెప్పించుకోవడం, లఘుపరిశ్రమలకు ప్రభుత్వ సహాయం వగైరా యెన్నో విషయాలు దీన్లో వున్నాయి. 960 పుటలు, 350 బొమ్మలు, గడ్డి బైండ్ ప్రతిధర రూ. 15.50, తపాలా ఖర్చు రూ. 2—00. ఇతర పుటలు : ఇంగ్లీష్, మరాఠీ రూ. 15—50, హిందీ రూ. 16—00, గుజరాతీ, మళయాళం, తమిళం, కన్నడం రూ.13

COTTAGE INDUSIRY APN-33 P. B. 1262. Behind Recruiting office Near Red Fort. Jamuna Road. Delhi-6. Telephone 26 15



మన్నికకు నాణ్యతకు గ్యారంటీగల యీ ఇంజను వాడకము దారునకు మిక్కిలి ఉపయోగకరమైనది. ఈ ఇంజనుకు సంబంధించిన అన్నిరకముల విడిభాగములు మావద్దలభ్యమగును

మాన్యుఫాక్చరర్సు-శ్రీ వేంకట దుర్గా ఇంజనీరింగ్ వర్క్సు
11-22-2 రాజారంగయ్యపాపారావురోడ్డు-విజయవాడ-1-(ఎ.పి)

శుభవార్త

శరీరములో ఏ భాగములోనైనా, పేరెదైన ఎన్నాళ్లనుండి బాధపడుతున్నా, మొండివ్యాధుల చికిత్సకు నాడీపరీక్షలు డా. N. S. Rao గారికి తెల్పండి. ప్రతినెల యీ క్రింది సెంటర్సులో క్రమం తప్పకుండా మాడాక్టర్సు బస చేయుదురు. సంప్రదించండి.

7వ తేదీ — విశాఖపట్టణం : హోటలు బ్రూటి డాబా గార్డెన్స్. ధర్మవరం : జనతా లాడ్జి, 9వ తేదీ— శ్రీకాకుళం : పుడిసి హోటలు. అనంతపురం : రాయల్ రిఫ్రెషింగు రూములు. 10వ తేదీ రాజమండ్రి : శాంతివిహార్ లాడ్జి (టుకురోడ్డు. హిందూపురం : సంజీవేశ్వర బిల్డింగ్సు. 11వ తేదీ కాకినాడ : మోడరన్ కాఫీ, (వల్లభాయి స్ట్రీట్,) కదిరి : ఆయురాప్ బ్రదర్స్, 12వ తేదీ విజయవాడ : పసంతపుపాల్ లాడ్జి మచిలీపట్నం : హోటలు అశోక. 13 తేదీ బెజ్జంవెడ్ : పై మూడు కేసు, విజ్యూరు : వారియంటల్ లాడ్జి, 14వ తేదీ హైదరాబాదు : లోకల్ లాడ్జి, తిరుపతి : బాలాజి లాడ్జి, సూర్యాపేట : రవీంద్రభవన్ లాడ్జి 15 వతేదీ పరకంగీ : హోటలు నటరాజు. నెల్లూరు : హోటలు అన్నపూర్ణ 16వ తేదీ కరీంనగర్ : ఉడిపి ఆనందభవన్, బంగోలు : లలితాస్ హోటలు,

N.B ఇతర మద్రాసు - పై సూరూస్టేటు ప్రాంగణములకొరకు తదితర వివరములకు పత్రికలు చూడండి. లేదా మాకు వ్రాయండి. కడుపునొప్పి తలనొప్పి— చర్మవ్యాధులు — పక్షవాతములు అర్థము కాని అనేకరకాల మొండి వ్యాధులు నాడి పరీక్షతో నిర్ణయించి ప్రత్యేకవైద్యము చేయుదురు. సంప్రదించుటకు రుసుము 5 రూ. మందు ఖరీదు వేరు. పై సెంటర్సులో ఉ. 9 గం. నుండి సా. 5 గం. వరకు సంప్రదించవలెను

రిజిస్టర్డు సెంటికల్ ప్రాక్టీషనర్సు కావలెను. పై సెంటరులో మా డాక్టర్లను కలవండి.

రావూస్ ప్రోడక్ట్సు, H.O 6-2-961 హైదరాబాద్. హైదరాబాద్-4. ఫోన్ నం.38498

SWASTIK

త్వరలో హర్యానా మంత్రివర్గ విస్తరణ

చండీఘర్, సెప్టెంబర్ 5: హర్యానా మంత్రివర్గంలో మరి 4 లేదా 7 మంది మంత్రులను అవసరమున్నా విస్తరణ జరగవచ్చునని తెలుస్తున్నది.

శ్రీ రావు బీరేంద్రసింగ్ నాయకత్వాన నున్న ఈ మంత్రివర్గంలో ప్రస్తుతానికి 21 మంది సభ్యులు వున్నారు.

శ్రీ వీరేంద్రసింగ్ నుంచి అధికారాన్ని హస్తగతం చేసుకోవడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ భగవత్‌దయాళ్‌శర్మ చేస్తున్న ప్రయత్నాల ఫలితంగా మంత్రివర్గ విస్తరణ జరుగుతున్నదట. మొత్తంమీద శ్రీ శర్మ ప్రయత్నాలను శ్రీ వీరేంద్రసింగ్ విఫలం చేయగలిగారని అభిజ్ఞ వర్గాలవారు అంటున్నారు.

శ్రీ సింగ్ నాయకత్వాన అధికారంలో వున్న సంయుక్త విధాయకదళ సభ్యుల సంఖ్య 42. ప్రతిపక్షం బలం 38గా ప్రస్తుతం వుంది. దానిలో జనసంఘం అంతర్భాగంగా వుంది. దీని సభ్యత్వం 13. రీతిలో కొందరు ముందుగా చీలిపోగలరని వార్తలు వచ్చాయి. ఆ తర్వాత నలుగురు మంత్రులు కూడా వీరిలో చేరదలచారట. జనసంఘ వర్గంలో చీలిపోదలచిన వారి పేర్లు, ఆరు తెలియవచ్చాయి. వీరు పదవులను వాంఛిస్తున్నారు. తగిన హామీలు జరిగిన తర్వాత వీరు అధికార పక్షంలోనే వుండిపోదలచారు. (యు. ఎన్:ఐ)

పంజాబు మంత్రివర్గ విస్తరణ జరగదట

చండీఘర్, సెప్టెంబరు 5 : పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ గుర్నాంసింగ్, తన మంత్రివర్గ విస్తరణ జరగగలదన్న వార్తలను నిరాకరించారు. ఇలాంటి ప్రతిపాదన ప్రస్తుతం లేదని ఆయన విలేకరులకు చెప్పారు.

యు. పి. లో మధ్యంతర ఎన్నికలు

రాజ్ నారాయణ్ ఖండన

వారణాసి, సెప్టెంబరు 6: ఉత్తర ప్రదేశ్‌లో మధ్యంతర ఎన్నికలు జరపాలని ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్ చేసిన సూచన, 'పుట్టి బుద్ధి నుంచో వెలువడినదిగా ఉన్నదని, ప్రజల పట్ల విధిని ముఖ్యమంత్రి గుర్తించలేక పోవడం విధారకరమని ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ రాజనారాయణ్ నిన్న ఇక్కడ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఐక్య సంఘటన పార్టీలు ఆహ్వానించి ప్రకటించిన కనీస కార్యక్రమాన్ని సక్రమంగా అమలు పరచ గలిగినంత కాలం ప్రస్తుత ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని చూరగొన గలదని ఆయన అన్నారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాల పరిస్థితి అస్థిమితం

కేంద్రమంత్రి రామ్‌సుభాగ్ సింగ్ విమర్శ

మద్రాసు, సెప్టెంబరు 5 :

కాంగ్రెసేతర ప్రభుత్వాల పరిస్థితి క్రమేణా అస్థిరతంగా తయారవుతున్నదనీ, ఆ రాష్ట్రాలలో ప్రజలవైఖరి కాంగ్రెసుకు అనుకూలంగా మారుతున్నదనీ కేంద్రప్రభుత్వ పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ రామ్‌సుభాగ్ సింగ్ నేడు ఇక్కడి చెప్పారు.

సార్వత్రిక ఎన్నికలకు ముందు కాంగ్రెసేతర పక్షాలు ప్రజలకు ఏవేవో ఆశలు కల్పించాయనీ, అయితే వాటిపాలు క్రింద ఉన్న రాష్ట్రాలలో పరిస్థితి బాగు పడక పోగా, దెబ్బతిని పోయిందనీ కూడా శ్రీ సింగ్ తమిళనాడు కాంగ్రెసు సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

కేంద్ర ప్రభుత్వాన్ని పడగొట్టవచ్చునని కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఆదిలో భావించాయనీ, అయితే ఇప్పుడు వాటికి నిరాశ కలిగిందనీ ఆయన తెల్పారు.

కాంగ్రెసు పార్టీ ఎంతో సమైక్యంగా ఉన్నందున, కేంద్రంలో కాంగ్రెసును పడగొట్టాలన్న కాంగ్రెసేతర ప్రభుత్వాల కల ఎన్నటికీ ఫలించదనీ శ్రీ సింగ్ చెప్పారు. "కాంగ్రెసేతర ప్రభుత్వాలు, కాంగ్రెసు పార్టీ కంటే ఉత్తమమైన విధానాలను రూపొందించడంలో ఒక అడుగు కూడా ముందుకువేయలేదు. కాంగ్రెసు పథానే అని కూడా అనిపిస్తున్నాయి" అని వివరించారు.

బిహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలోని కాంగ్రెసేతర ప్రభుత్వాలను ప్రస్తావించి, "కమ్యూనిస్టులతోనూ, మత శక్తులతోనూ ఇదివరలో ఎలాంటి పొత్తుకు అంగీకరించని పార్టీలు, కాంగ్రెసును ఇబ్బంది పెట్టడానికి ఇప్పుడు కలిసికట్టుగా పని చేస్తున్నవని శ్రీ సింగ్ తెల్పారు.

కాంగ్రెసు పార్టీకి ఉజ్జ్వలమైన భవిష్యత్తు కలదని శ్రీ సింగ్ ఆశాభావం వెల్లడించారు. "ఎన్నికలలో తాత్కాలికంగా పరాజయాలు కలిగినప్పటికీ, మనం సమైక్యంగా పని చేసినట్లయితే, ఏ కాంగ్రెసేతర ప్రభుత్వం మనలను వోడించజాలదు. అని ఆయన విశదం చేశారు.

భాషా సమస్యను ప్రస్తావించి, "దేశంలో ఒక వర్గం ప్రజలను నిర్లక్ష్యం చేసే ఏ చర్య తీసుకోవడం జరుగదు"ని శ్రీ సింగ్ హామీ ఇచ్చారు. (యు. ఎన్. ఐ)

బెంగాల్ మంత్రులకు ప్రవర్తనా నియమావళి

కలకత్తా, సెప్టెంబరు 6: పశ్చిమ బెంగాల్ ఐక్యసంఘటన నిన్న ఇక్కడ సమావేశమై మంత్రులకు ప్రవర్తన నియమావళి రూపొందించింది. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీ అధ్యక్షత వహించారు.

మంత్రులు సభలలో మాట్లాడేటప్పుడు గాని, అధికార విధానం గురించి బహిరంగ ప్రకటనలు చేసే సందర్భంలోగాని ప్రభుత్వ వైఖరిని వివరించేటట్లు వుండాలని నియమావళిలో పేర్కొనబడింది.

మంత్రివర్గంలో నిర్ణయించబడిన అన్ని విషయాలకు మంత్రి బాధ్యుడని ఈ నిర్ణయాలను వ్యతిరేకించకపోవడమేగాక మంత్రివర్గ నిర్ణయాలకు బయట కూడా కట్టుబడి వ్యవహరించాలని సూత్రీకరించబడింది.

మంత్రివర్గం సమావేశమై ఏ నిర్ణయమైనా తీసుకుంటే ఆ సమావేశానికి ఏ మంత్రి అయినా హాజరు కాక పోయినప్పటికీ, ఆ నిర్ణయానికి అతడు కట్టుబడి వుండాలని తిరిగి పరిశీలించాలని ఆ మంత్రి అభిప్రాయపడితే మంత్రి వర్గాన్ని ఆ విధంగా కోరవచ్చునని నియమావళిలో పేర్కొనబడింది.

మంత్రివర్గం ఏదైనా ఒక నిర్ణయం తీసుకున్న సమావేశానికి హాజరైన మంత్రి సమావేశం తర్వాత కూడా ఆ నిర్ణయాన్ని తిరిగి పరిశీలించాలని కోరవచ్చు. అయితే మంత్రివర్గ నిర్ణయాన్ని ఏ మంత్రి బహిరంగంగా విమర్శించరాదు. తిరిగి పరిశీలించేవరకు ఆ నిర్ణయాన్ని అతడు అనుసరిస్తూనే వుండాలి.

నాగార్జునసాగర కార్మికుని మృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయపురి, సెప్టెంబరు 5: నాగార్జునసాగర్ కుడి ఒడ్డున రాళ్లుకొట్టే కార్మికుడు చిన్నస్వామి నేటిసాయంత్రం ఎడమ వడ్డుకు తిరిగి వెడుతూ డాం గ్యాలరీలో పూరిపిరాడక మరణించాడు.

అతని వయస్సు 40 సంవత్సరాలు. అతను గత పది సంవత్సరాలుగా యిక్కడ పని చేస్తున్నాడు. గ్యాలరీలో ఉండగా అతను స్పృహ తప్పి పడిపోయాడనీ అతనితో బాటు పని చేసేవారు చెప్పారు.

అక్కడి నుంచి ఆసుపత్రికి తీసుకు వెడుతూండగా దారిలో అతను మరణించాడు.

10వ తేదీన పి. సి. సి కార్యవర్గం సమావేశం

హైదరాబాదు, సెప్టెంబరు 5—ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యవర్గ సమావేశం 10వ తేదీన ఉదయం గం. 9—30కు గాంధి భవన్‌లో జరుగుతుంది.

సమావేశానికి హాజరు కావలసిందిగా వివిధ జిల్లా కాంగ్రెసు అధ్యక్షు కార్యదర్శులను, జిల్లా పరిషత్‌లలో కాంగ్రెసు పార్టీల నాయకులను ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఒక పత్రికా ప్రకటన ద్వారా కోరుతున్నది. సమావేశంలో భూమి శిస్తు బిల్లుపై కూడా చర్చ జరుగుతుంది. దానిని అజెండాలో చేర్చటం జరిగింది.

కౌలుదారీ కేసులను న్యాయస్థానాలకు అప్పగించేయోచన

ముఖ్యమంత్రి వెలడి : అదనంగా కొన్ని కోర్టులు పెట్టాలని జగన్మోహనరెడ్డి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

కరీంనగర్, సెప్టెంబరు 5 : ప్రస్తుత దేశ పరిస్థితులలో న్యాయవాదులు ప్రధాన పాత్రను వహించవలసి ఉన్నదని ఇక్కడ నూతనంగా నిర్మించిన జిల్లా కోర్టు భవనాలకు నిన్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి ప్రారంభోత్సవం జరుపుతూ అన్నారు ఈ భవనాల నిర్మాణానికి రు 7 లక్షలు ఖర్చు అయింది.

కౌలుదారీ చట్టం క్రింద వచ్చే వివాదాల విచారణను న్యాయ స్థానాల పరం చేయాలన్న ప్రతిపాదన పరిశీలనలో ఉన్నదని ముఖ్యమంత్రి తెలియజేశారు. ఇందువల్ల జూనియర్ న్యాయవాదులకు కొంతపని ఉండగలదన్నారు.

ఈ సభికు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. జగన్మోహన రెడ్డి అధ్యక్షత వహిస్తూ, కోర్టులకు నుంచి భవనాలను నిర్మించినందుకు కరీంనగర్ వాసులకు అభినందనలు తెలియ జేశారు. ఈ భవనం యిప్పుడు పెద్దదిగా ఉన్నా, కొంత కాలం పోయేసరికి యిది సరిపోదన్నారు. కొన్ని ప్రదేశాలలో కోర్టులకు, న్యాయమూర్తుల నివాసానికి భవనాలను శీఘ్రంగా నిర్మించవలసిన అవసరం ఉన్నదన్నారు.

కేసుల పరిష్కారాన్ని గురించి శ్రీ జగన్మోహనరెడ్డి ప్రస్తావించి, కొన్ని కేసులు అయిదేళ్లుగా పరిష్కారం కాకుండా ఉన్నాయన్నారు సమనులు జారీ చేయడం వంటి వాటి విషయాలలో జరిగే ఆలస్యాలకు కారణాలను తెలుపవలసినదిగా తాము కోరామన్నారు. కొన్ని జిల్లాలలో అదనపు కోర్టులను ఏర్పాటు చేసే అవసరం కూడా ఉన్నదన్నారు. ఈ సమస్యలను పరిశీలించవలసినదిగా న్యాయవాదులను కోరారు.

కౌలుదారి చట్టానికి సంబంధించిన కేసులను న్యాయస్థానాలకు అప్పగించే ప్రతిపాదనకు ఆయన హర్షం వ్యక్తం చేశారు.

అంతకు ముందు ప్రణాళిక, న్యాయశాఖల మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి సభికులకు స్వాగతం చెప్పారు.

జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ కె. ఎం. కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

తర్వాత అతిథులకు శ్రీ కృష్ణమూర్తి కోర్టు భవనాలను చూపారు. కరీంనగర్ న్యాయవాద సంఘంవారు ముఖ్యమంత్రికి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి విందు చేశారు.

ప్రాంతీయ భాషలో ఉన్నత విద్యాబోధన : అధ్యాపకుల భిన్నాభిప్రాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 5: ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం ఇక్కడ ఏర్పాటు చేసిన గోష్ఠిలో ఉన్నత విద్యాబోధనలో ప్రాంతీయ భాషలను ప్రవేశ పెట్టాలన్న విషయంపై విభిన్న అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

ప్రాంతీయ భాషలను ప్రవేశపెట్టడం వల్ల విద్యార్థులకు విషయం బాగా అర్థం కాగలదని కొందరు వాదించారు. దీనిని వ్యతిరేకించినవారు యీ ప్రతిపాదనవల్ల ప్రాంతీయ, హుందులిన నిబేధాలు కలుగగలవనీ, దీర్ఘకాలంలో జాతీయ సమైక్యతకు దీనివల్ల దెబ్బతగులగలదనీ వాదించారు.

ఈ గోష్ఠికి హయ్యర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీ ఎల్. బుల్లయ్య అధ్యక్షత వహిస్తూ ఉన్నత విద్యా బోధనకు ప్రాంతీయ భాషలను ప్రవేశపెట్టడాన్ని సమర్థించారు. శాస్త్రీయ, సాంకేతిక పదాలను తర్జుమా చేయడంలో ఉపాధ్యాయులు జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన హెచ్చరించారు. శాస్త్ర, సాంకేతిక విషయాలకు సంబంధించి అంతర్జాతీయంగా గుర్తించిన పదజాలాన్ని మార్చరాదని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ గోష్ఠి డైరెక్టర్ శ్రీ బి. వి. చలపతిరావు చర్చను ప్రారంభిస్తూ ప్రాంతీయ భాషలలో తగిన పాఠ్యపుస్తకాలను రూపొందించవలసిన అవసరాన్ని పేర్కొన్నారు. భాష తెలియడం, ఆ భాషలో విద్యా బోధన చేయడం వేరు వేరు విషయాలనీ, అందువల్ల ప్రాంతీయ భాషలలో విద్యా బోధనకు ఉపాధ్యాయులు కూడా కొంత కృషి జరుపడం అవసరమన్నారు.

ఇది అత్యంత ప్రధాన సమస్య గనుక దీనిని ఒక సమావేశంలోగాక దఫదఫాలుగా చర్చించాలని నిశ్చయించారన్నారు.

ఎ. ఐ. సి. సి.

భోపాల్, సెప్టెంబరు 5 : అఖిల భారత కాంగ్రెస్ సంఘం రానున్న సమావేశం లోగడ సూచించినట్లు భోపాల్ కాక జబల్పూరులో జరుగుతుంది.

నేడిక్కడ సమావేశమైన మధ్యప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్‌సంఘ కార్యవర్గ సమావేశంలో ఈమేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశానికి ఎ. ఐ. సి. సి. కోశాధికారి శ్రీ లతుల్య ఘోష్ కూడా హాజరైనారు. సమావేశం తేదీలలో (అక్టోబర్ 28, 29) మాత్రం మార్పులేదు.

* కావలెను *

మేము నిమ్మలపాలెం సాంఘిక చిత్రంలో నూతన నటీ నటులకు, గాయనీ గాయకులకు అవకాశము యివ్వ తలచుకున్నాము. అభిరుచి, ఆసక్తి కష్టపాలు పడుట, అనుభవము, ఇతర వివరములతో మా నటీనటులు రెండు రకముల కార్డు సైజు ఫోటోలు ఈ దిగువ అడ్రసుకు సెప్టెంబరు 30వ తేదీ లోగా పంపవలెను.

సూర్యా ఆర్టు పిక్చర్సు,
దొండపర్తి, విశాఖపట్నం-4.

మా ప్రథమ వార్షికోత్సవ సందర్భమున మా లో సహకరించి, ప్రోత్సహించిన శ్రేయోభిలాషులకు వినయపూర్వకముగా అర్పించు కృతజ్ఞతాభివందనములతో

* నూతన షోరూమ్ *

ది 7-9-1967 న ప్రారంభించుచున్నామని తెలుపుటకు సంతోషించుచున్నాము.

పద్మా ఏజన్సీస్,
మెయిన్ రోడ్డు :: విశాఖపట్నం-2.

ఆమె నిలవచేయడము కూడ నేర్చుకోగలదు.
ఆమె పేర ఒక మైనర్స్ సేవింగ్స్ అకౌంటును దేనా బాంకులో ప్రారంభించండి.
మైనర్స్ సేవింగ్స్ అకౌంట్—వడ్డీ 4%
11 స్టేట్లలో 180 పైగా బ్రాంచీలతో జాతికి సేవ చేస్తున్నది

మొత్తము అమలులో ఉన్న ఫండులు రు. 100 కోట్లకు మించినవి

దేనా బ్యాంక్ లిమిటెడ్
హెడ్ ఆఫీసు : దేవకరణ్ నాథ్ బిల్డింగ్స్, 17, పార్లమెంట్ స్ట్రీట్, న్యూఢిల్లీ-1.
ప్రధాన కార్యనిర్వాహక అధికారి : కె. గాంధి, మేనేజింగ్ డైరెక్టర్.

హైదరాబాద్, సికింద్రాబాద్‌లో మా బ్రాంచీలు :
బ్యాంక్ వీధి, సుల్తాన్ బజార్, హైదరాబాద్, నం. 116, మహాత్మాగాంధీ రోడ్, సికింద్రాబాద్

మీ కుటుంబ ఆరోగ్యముకోసం విటమినులు మరియు ఖనిజములు ఆవశ్యకం.

ఇవి చాలినన్ని వారికి లభించుచున్నవా?

క్రొత్త విమ్‌గ్రన్ మల్టిపుల్ విటమినులు-ఖనిజముల బిల్లలు!

విటమినులు మరియు ఖనిజముల లోటు మీ కుటుంబ ఆరోగ్యమును పాడుచేయును. అలసట, జబుబు, ఆకలి మందం, పీరపము, చర్మవ్యాధులు మరియు వళ్ల జబ్బులు...ఇవి ముఖ్యావశ్యకమైన విటమినులు మరియు ఖనిజముల లోటు వల్ల సామాన్యంగా సంభవించుచుండును.

బహు జాగ్రత్తమైన శ్రద్ధతో యోచించి తయారుచేయబడు ఆహారములందు సహితము ఇంకా ఈ విటమినులు, ఖనిజములను గురించి తరుచు లోపం కలుగును. మనమైన, పుష్టికర ఆహారమంతయు సంతులితమైన ఆహారము కానేరదు. అనేక విధాల ఆహారములందు విటమినులు ఖనిజముల లోటు వుండును, అట్టి సందర్భంలో మీ కుటుంబము ముఖ్యావశ్యకమైన విటమినులు, ఖనిజములు అన్నియు—సరియైన మోతాదులో పొందుచున్నారని మీరు ఎట్లు నిర్ధారణ చేసుకోగలరు ?

మీ కుటుంబములో ప్రతి ఒక్కరికిన్ని ఈ ముఖ్యావశ్యకమైన పుష్టికర పదార్థములను వారికి కావలసిన మోతాదులో హాయిగా లభించుచుండుటకు వారికి విమ్‌గ్రన్-స్క్విబ్ మల్టిపుల్ విటమినులు-ఖనిజముల బిల్లలను ఇవ్వండి. రోజుకి ఒక్కటి ఈ ఆరోగ్యకరమైన ఆలవాటును నేటి నుండిమే ఎందుకు ప్రారంభించగూడదు ?

విమ్‌గ్రన్‌లో పదకొండు ముఖ్యమైన విటమినులు, ఎనిమిది ఖనిజములు సరియైన మోతాదులో వున్నవి. ఎఱ్ఱని రక్తకణములను వృద్ధిపరచి, శక్తిని కలిగించుటకు ఐరన్, ఎముకలను, వళ్లను దృఢముగా నుంచుటకు కాల్షియమ్, జబుబును నిరోధించే శక్తిని బలపరచుటకు విటమిను సి మంచి నేత్ర దృష్టికి మరియు ఆరోగ్యవంతమైన చర్మమునకు విటమిను ఎ, ఆకలిని పుట్టించి అంతర్యాళ శక్తిని పెంపొందించుటకు విటమిను బి12, అంతేగాక మీ కుటుంబ ఆరోగ్యము నిమిత్తం అవసరమైన ఇంకా యితర ముఖ్యమైన పుష్టికర పదార్థములు గలవు.

విమ్‌గ్రన్ ఒక్క బిల్ల జరీదు సుమారు 13 పైసలు మాత్రమే, మీ కుటుంబ ఆరోగ్యము కోసం చిలంగా బహు స్వల్ప ఖర్చు. ఈ దినమే విమ్‌గ్రన్ కొనండి—ప్రతి దినమూ విమ్‌గ్రన్ తీసుకోండి.

విమ్‌గ్రన్® విమ్‌గ్రన్ ఒక్క బిల్లే దినమునకు మీకు పు

మ్యాట్నీతో విడుదల









Printed and Published for Nageswararao Estates (Private) Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press Gandhinagar Vijayawada-3 Editar S. Sambhu Prasad Phone Vijayawada 5226 & 8667.